
ఆంధ్రజ్యోతి

20 రంగారెడ్డి

ఆదివారం 7 జనవరి 2018





నేడు ముత్యాల ముగ్గుల పోటీలు

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో రంగవల్లులు

ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ ఆధ్వర్యంలో ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నారు. 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్, టాటా జెమినీ టీ, టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సేల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు ఆధ్వర్యంలో జరిగే ఈ ముత్యాల ముగ్గుల పోటీలు ఉదయం 9.00 గంటల నుంచి పట్టణంలోని శివదత్తా గార్డెన్‌లో జరగనున్నాయి. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతిగా రూ. ఐదు వేలు, ద్వితీయ బహుమతిగా రూ. మూడు వేలు, తృతీయ బహుమతి కింద రెండు వేల రూపాయల నగదు బహుమతులు అందజేయనున్నారు.

3లో..



- ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు వినియోగించుకోవాలి
- పభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి
- తండాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి
- ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయా చింతమన్ ఇవంతే

7

అత్యాచార బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి

కుప్పలు తెప్పలుగా

- అంగన్‌వాడీ కొలువులకు దరఖాస్తులు వెల్లువ
- 287 పోస్టులకు 5,277 దరఖాస్తులు
- అత్యధికంగా హయత్‌నగర్ నుంచి ..
- బీఈడీ, ఇంజనీరింగ్ అభ్యర్థుల ఆసక్తి
- 62 అంగన్‌వాడీ ఖాళీలకు 3,461
- 171 ఆయా పోస్టులకు 807 దరఖాస్తులు

3



మరుగుదొడ్లను త్వరగా పూర్తిచేయాలి



7

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రఘునందన్‌రావు

స్వచ్ఛ్‌భారత్ మిషన్ కింద ఎంపిక చేసిన గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలి. పనుల్లో పురోగతి లేని మండలాధికారులపై చర్యలు తీసుకుంటాం. - కలెక్టర్ రఘునందన్‌రావు

ఆహారభద్రత కార్డులు.. లేనట్టేనా?

- జిల్లాల పునర్విభజనతో గందరగోళం
- ప్రతి పథకానికి ప్రామాణికం రేషన్‌కార్డే..
- నగదు బదిలీ యోచన..?
- నిరుపయోగంగా పాత రేషన్‌కార్డులు
- కొత్త కార్డులివ్వని ప్రభుత్వం
- కార్డుల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలు
- మూడున్నరేళ్లు గడుస్తున్నా.. అడ్రస్ లేని ఆహారభద్రత కార్డులు

తెలంగాణ సర్కార్ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లయినా.. ఆహారభద్రత కార్డుల అడ్రస్ లేకుండా పోయింది. ఇదిగో ఇస్తున్నాం.. అదిగో ఇస్తున్నాం అంటూ ఊరించిన సర్కార్ ఆ దిశగా దృష్టి సారించడం లేదు. జిల్లాల పునర్విభజనకు ముందు ఆహారభద్రత కార్డుల స్లిప్‌లను పంపిణీ చేసింది. విభజన తర్వాత జిల్లాల కోడ్ మారడంతో కార్డులను పంపిణీ చేయకుండా నిలిపివేశారు. ప్రతి సంక్షేమ పథకంలో లబ్ధిదారులకు ఎంపికకు ఆహారభద్రత కార్డులనే ప్రామాణికంగా తీసుకుంటుండంతో ఇటు కొత్త కార్డులు కాక, అటు పాత కార్డులు లేక వినియోగ దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎంతో మంది నిరుపేదలకు ఇప్పటికీ ఆహారభద్రత కార్డులు లేవు. ఇటీవల రేషన్ బియ్యానికి నగదు బదిలీ అంశాన్ని ప్రభుత్వం తెరపైకి తేవడంతో ఆహారభద్రత కార్డులు ఇస్తారా.. ఇవ్వరా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

7



ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉద్యోగాల భర్తీ

జ్యోత్స్న, వికారాబాద్ జిల్లా శిశు సంక్షేమాధికారి



వికారాబాద్ అర్బన్ : జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 101 టీచర్, ఆయాల పోస్టులు భర్తీ చేయడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. కొత్త జిల్లా యూనిట్‌గా అంగన్‌వాడీ టీచర్, ఆయాల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేశాం. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు వేతనాలు పెరగడంతో ఈ పోస్టు లకు బాగా డిమాండ్ పెరిగింది. రోస్టర్ పాయింట్ల ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించాము. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో రోస్టర్, మెరిట్ ప్రకారం ఖాళీలను భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేశాము. జిల్లాలో కొడంగల్, మర్పల్లి, తాండూరు, వికారాబాద్, పరిగి ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 1107 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో 969 మెయిన్ కేంద్రాలు కాగా, 138 మినీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో 6 నెలల నుంచి ఏడాది వయస్సు ఉన్న చిన్నారులు 9115 మంది ఉండగా, ఏడాది నుంచి మూడేళ లోపు వయస్సు కలిగిన వారు 28,638 మంది ఉన్నారు. మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు ఉన్న చిన్నారులు 26,283 మంది ఉన్నారు. వీరితో పాటు బాలింతలు, గర్భిణులు వస్తారు. జిల్లాలో మెయిన్, మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో మొత్తం 101 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాల్లో 20 టీచర్, 64 సహాయకుల (ఆయాలు) పోస్టులు ఖాళీగా ఉండగా, మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో 17 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లకు నెల వేతనం రూ.7 వేల నుంచి రూ.10,500లకు పెంచగా, ఆయాలకు రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచింది. పాలు, పౌష్టికాహారం, గుడ్ల సరఫరా బాధ్యత కూడా వీరిపైనే ఉంచడం జరిగింది. గతంలో ఆయా ఉద్యోగానికి కనీసం 6వ తరగతి చదివితే సరిపోయేది. అయితే ఈసారి ఆయా కనీస విద్యార్హత 10వ తరగతిగా నిర్ణయించాము. టీచర్ ఉద్యోగానికి గతంలో ఉన్న మాదిరిగానే 10వ తరగతి విద్యార్హత ఉంది. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుతో పాటు తమ విద్యార్హత, కులం, నివాసం తదితర సర్టిఫికెట్లతో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 11న వాటిని మేము సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేస్తాము. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటవుతుంది. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఏర్పాటయ్యే ఈ కమిటీలో నేను క న్వీనర్‌గా, జిల్లా వైద్యాధికారి, ఆర్డీవో సభ్యులుగా కొనసాగనున్నారు. ఎస్సీ, ఎస్టీ హాబిటేషన్లలో ఖాళీగా ఉన్న పోస్టులను ఆయా సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులతో భర్తీ చేయాల్సి ఉంటుంది. మిగిలిన ఖాళీలను రిజర్వేషన్ ప్రక్రియను అనుసరించి కొత్త జిల్లా యూనిట్‌గా రోస్టర్ పాయింట్ల ప్రకారం కేటాయించేలా చర్యలు చేపడుతున్నారు. పదవ తరగతిలో వచ్చిన మార్కులకు 80 మార్కులు, వితంతువు అయితే అదనంగా మరో 5 మార్కులు, అనాథలైతే 10 మార్కులు, ప్రత్యేక అవసరాలు కలిగిన అభ్యర్థులకు 5 మార్కులు అదనంగా కలిపి ఎంపిక చేస్తారు. ఇదిలాఉంటే, తమ ఉద్యోగాలకు చాలా కాలంగా గైర్హాజరవుతున్న టీచర్లు, ఆయాలను తొలగించేందుకు నిర్ణయించాం. ఆన్‌లైన్ విధానం అయినప్పటి నుంచి గైర్హాజరైన అంగన్‌వాడీలకు వేతనాలు ఇవ్వడం లేదు. అలాంటి వారు జిల్లాలో 15 మంది వరకు ఉన్నారు. వారికి నోటీసులు ఇచ్చి రెండు నోటిఫికేషన్ వేసే ఆలోచనలో ఉన్నాం.

మహిళ



తోటి మహిళలతో చర్చిస్తున్న నాగలక్ష్మి

జూట్ బ్యాగ్‌ల తయారీలో రాణిస్తున్న మహిళ

ఉన్నత చదువులు చదివి స్వయం ఉపాధిపై దృష్టి

పలువురికి ఉపాధి కల్పించడమే లక్ష్యం



నాగలక్ష్మి తయారు చేసిన జూట్ బ్యాగులు

కీసర : ఉన్నత చదువులు చదివిన ఓ మహిళ స్వయం ఉపాధిపై దృష్టి సారించి పలువురికి ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. అందరిలా మహిళా సంఘాల నుంచి, బ్యాంక్‌ల నుంచి రుణాలు తీసుకొని వ్యాపారం చేయకుండా భర్త సహకారంతో తన బంగారు నగలను తాకట్టు పెట్టి మరీ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జూట్‌బ్యాగ్‌లను తయారు చేస్తోంది ఓ మహిళ. వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన వలప్ప నాగలక్ష్మి బీఏలో డిగ్రీ పట్టా పొందింది. డిగ్రీ పట్టా పొందిన నాగలక్ష్మి ప్రైవేట్ రంగంలో పలు ఉద్యోగాలు చేసింది. ఉద్యోగాలు చేసినా సంతృప్తి చెందని నాగలక్ష్మి మీడియా రంగంలో రాణించాలని దూరదర్శన్ కేంద్రం విధులు నిర్వహించింది. అయినా సంతృప్తి చెందని నాగలక్ష్మికి సొంత వ్యాపారం చేయాలనే ఆలోచన మొదలైంది. ఆలోచన వచ్చిందే అదునుగా భర్త శ్రీధర్‌రావుకు వ్యాపారం ప్రారంభించాలనే ఆలోచనను తెలియజేసింది. దీంతో పలువురి సూచనల మేరకు పర్యావరణ పరిరక్షణకు జూట్‌బ్యాగ్‌లు తయారు చేసి మార్కెటింగ్ చేసి ఆర్థికంగా ఎదగాలనుకుంది. ఈమేరకు సమీప దమ్మాయిగూడ గ్రామంలో రెండు నెలల పాటు జూట్‌బ్యాగ్ తయారీలో శిక్షణ తీసుకున్న నాగలక్ష్మి నాగారంలో గత సంవత్సరం నవంబర్‌లో మూడు లక్షల పెట్టుబడితో సొంత తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ప్రారంభించిన ఆనతి కాలంలోనే చక్కటి నాణ్యతతో కూడిన బ్యాగ్‌లు తయారు చేసి వినియోగదారుల మన్ననలు పొందింది. దీంతో వ్యాపారం రాణించింది. వ్యాపారం సాఫీగా సాగుతుండటంతో పదిమంది నిరుపేద మహిళలకు ఆమె వ్యాపార కేంద్రంలో జూట్‌బ్యాగ్‌ల తయారీపై శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ తీసుకున్న మహిళలు నాగలక్ష్మి కేంద్రంలోనే పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారు. కాగా ఇటీవల కాలం లో మహిళా సంఘాలు రుణాలు సమకూర్చి పలువురు మహిళలకు ఇలాంటి జూట్‌బ్యాగ్‌ల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తుండటంతో సమాజంలో పోటీ పెరిగింది. దీంతో కొద్దిగా సమస్యలు తలెత్తినా కుంగిపోకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటు వాట్సప్, ఫేస్‌బుక్‌లో తోటి స్నేహితులతో, భర్త ప్రోత్సాహంతో మార్కెటింగ్ చేయడం జరుగుతోంది. ముఖ్యంగా వినియోగదారులు అధికంగా ఉండే షాపులను ఎంచుకొని షాపు యజమానుల వద్దకు వెళ్ళి తనదైన రీతిలో మార్కెటింగ్ చేస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నాగలక్ష్మి నిలదొక్కుకుంటు పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ఇదిలాఉండగా తన సొంత డబ్బుతో వ్యాపారం ప్రారంభించిన నాగలక్ష్మికి ప్రభుత్వం తగిన సహకారం అందించినట్లయితే రానున్న రోజుల్లో పెద్ద జూట్‌బ్యాగ్ పరిశ్రమను నెలకొల్పేందుకు కృషి చేస్తుంది. దీంతోపాటు వందమందికి పైగా మహిళలకు ఉపాధి కల్పించడమే తన లక్ష్యమంటూ జూట్‌బ్యాగ్ తయారీ వ్యాపారంలో ముందుకు సాగుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది నాగలక్ష్మి.



మహిళలకు శిక్షణ ఇస్తూ...



బ్యాగులు తయారు చేస్తున్న మహిళలు



పదిమందికి ఉపాధి కల్పించడమే లక్ష్యం..

స్వయం ఉపాధిలో రాణిస్తూ పదిమందికి ఆసరాగా నిలవడమే లక్ష్యంగా వ్యాపారంలో ముందుకు సాగుతున్నాను. సమాజంలో జూట్‌బ్యాగ్ వ్యాపారంలో పోటీతత్వం ఉన్న భర్త శ్రీధర్‌రావు సహకారంతో మార్కెటింగ్ చేసుకుంటు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నాను. ఉన్నత చదువులు చదివిన మాలాంటి మహిళలకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తే తయారీ కేంద్రాన్ని పరిశ్రమగా మలిచి వందమందికి పైగా మహిళలకు ఉపాధి కల్పించడానికి సిద్ధంగా ఉన్నాను.

-నాగలక్ష్మి (ఫైల్)

భక్తి

భక్తుల పూజలందుకుంటున్న సాయిబాబా



యాచారం : రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని చౌదర్‌పల్లి గేటు సమీపంలో పంట పొలాల మధ్య కొలువైన శ్రీ షిరిడీ సాయిబాబా భక్తులు కోరిన కోరికలు తీరుస్తున్నారు. ఆలయంలో ప్రతి గురువారం యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నం మండలాల నుంచి భక్తులు వచ్చి స్వామి వారికి సేవలు చేస్తుంటారు. ఆలయ పూజారి రాఘవేంద్రశర్మ ప్రతిరోజు ఆలయం వద్దే ఉండి పూజలు చేస్తుంటారు. దూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి స్వామి వారికి పూజలు చేయడంతో పాటు చిన్నారులకు నామకరణం తదితర కార్యక్రమాలు చేస్తుంటారు. కొంతమంది భక్తులకు అన్నదానం కూడా చేయడం జరుగుతుంది. స్వామి వారికి ఒకవైపున ఉన్న వినాయకుడు కూడా భక్తుల పూజలందుకుంటున్నారు. ఆలయానికి ఒకవైపు శంకరుడు వెలిశాడు. షిరిడీ సాయిబాబా స్వామి వారికి పూజల అనంతరం పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మామిడితోట ఉండడంతో వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది.

ఉద్యోగపర్వం

పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

రాజు, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు



షాద్‌నగర్‌రూరల్: మహిళలు ఎక్కువ మంది పనిచేసే పరిశ్రమల వద్ద అందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. ముఖ్యంగా చిన్న పిల్లల సంరక్షణ కోసం పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు ఆయాలను కేటాయించాలి. అంతేకాకుండా ఖచ్చితంగా 8 గంటల పని వేళలను అమలుచేయాలి. మహిళలతో పగలు మాత్రమే పనులు చేయించుకోవాలి. మధ్యలో గంట విశ్రాంతి ఇవ్వాలి. పనిచేసే ప్రదేశంలో మహిళల కోసం ప్రత్యేకంగా బాత్‌రూమ్‌లు, టాయిలెట్లు నిర్మించాలి. సేఫ్టీ పరికరాలు, మాస్కులు, గ్లౌజ్‌లు, హెల్మెట్‌తో పాటు డ్రస్ కోడ్‌ను అమలు చేయాలి. అంతేకాకుండా ప్రథమ చికిత్స, వైద్యసేవలను అందుబాటులో ఉంచాలి. పనిచేసే చోటు దూరంగా ఉంటే రవాణా సౌకర్యం కల్పించాలి. స్త్రీ, పురుషులకు వ్యత్యాసం చూపకుండా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. తేడాలు చూపడం సరైన విధానం కాదు.



బోల్తాపడిన లారీ (ఇన్‌సెట్‌లో) మృతిచెందిన బుగ్గయ్య

కారును ఢీకొన్న లారీ

ఒకరు మృతి.. ముగ్గురికి తీవ్రగాయాలు

షాద్‌నగర్‌రూరల్: షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎలికట్ట శివారులో పరిగి రోడ్డుపై శనివారం మధ్యాహ్నం లారీ - కారును లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్రంగా గాయాలయ్యాయి. కొందుర్గు మండలం ఉత్తరాస్‌పల్లి గ్రామానికి చెందిన బుగ్గయ్య(45) అనే వ్యక్తి లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అదే మండలంలోని రేగడి చిల్కమర్రిలో లారీలో మక్కలు నింపుకొని షాద్‌నగర్ వైపు వస్తున్నాడు. అయితే నందిగామ మండల కేంద్రానికి చెందిన గోవు యాదయ్య(50), ఆయన భార్య బుజ్జమ్మ(45), కుమారుడు రాకేష్(26) కారులో పరిగిలో ఉన్న కూతురు వద్దకు వెళుతున్నారు. వీరి కారు ఎలికట్ట శివారులోని దేవశ్రీ పరిశ్రమ వద్దకు రాగానే వేగంగా వస్తున్న లారీ ఢీకొంది. లారీ అదుపుతప్పి బోల్తా పడడంతో డ్రైవర్ బుగ్గయ్య లారీ కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. కారు నుజ్జునుజ్జు కాగా అందులో ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

ఎయిర్‌పోర్టులో బంగారు బిస్కెట్ల పట్టివేత



శంషాబాద్‌రూరల్ : విమానాశ్రయంలో అక్రమంగా తరలిస్తున్న 349 గ్రాముల బంగారు బిస్కెట్లను కస్టమ్స్ అధికారులు శనివారం పట్టుకున్నారు. కస్టమ్స్ అధికారుల వివరాల ప్రకారం... మస్కట్ నుంచి ఒమన్ ఎయిర్‌లైన్స్ ఉదయం ఐదు గంటలకు శంషాబాద్‌లో ల్యాండైంది. కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేస్తుండగా మహిళ ఎత్తుకున్న చిన్నపిల్ల సాక్స్‌లో బంగారు బిస్కెట్లు లభించాయి. దీంతో ఆమెను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు. పట్టుబడిన బంగారం విలువ దాదాపు 10 లక్షలకు పైగా ఉంటుందని చెప్పారు.కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

రాష్ట్ర మత్స్య, కార్మిక సంఘం కార్యవర్గం నియామకం

శంషాబాద్‌రూరల్ : రాష్ట్ర మత్స్యకార, మత్స్యకార్మిక సంఘం కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షుడిగా ఎం. కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా లెల్లెల బాలకృష్ణ, ఆఫీస్ బేరర్స్‌గా నీలం శీను, మోహన్, రమేష్, శేఖర్‌గౌడ్, శంకర్, నర్సింహ, లలిత, వర్మ, చందు, శ్రీరాములను ఎన్నికున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మత్యకార, కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని చెప్పారు.

సోలార్ పరికరాల చోరీ

షాద్‌నగర్‌అర్బన్: పట్టణ పరిధిలోని కొత్తపేట వెళ్లే రహదారిలో గల బైపాస్ అండర్‌పాస్ వద్ద ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ దీపంపై గల సోలార్ ప్యానెళ్లు, బ్యాటరీ చోరీకి గురైనాయి. బైపాస్ రహదారి ఏర్పాటు అయినప్పుడు అండర్‌పాస్ వద్ద సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను, విద్యుత్ దీపాలను ధ్వంసం చేస్తుండటంతో ఇరువైపులా సోలార్ విద్యు త్ దీపాలను ఏర్పాటు చేశారు. సోలార్ విద్యుత్ దీపాలు కొద్దిరోజులు వెలిగి తర్వాత ఒకవైపు ఏర్పాటు చేసిన స్తంభంపై బ్యాటరీని, సోలార్ ప్యానెళ్లను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. రాత్రి అయితే అక్కడ మందుబాబులు తిష్ఠవేసి హంగామా సృష్టిస్తున్నట్లు వాహనచోదకులు వెల్లడించారు. ఈ దారిగుండా పరిశ్రమలు, ఫౌల్ట్రీఫాంలలో పనిచేసేందుకు వెళ్తున్న మహిళల పట్ల మందుబాబులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో 11 నుంచి వాలీబాల్ టోర్నీ

ఆమనగల్లు : వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈనెల 11 నుంచి 13 వరకు భారతీయ జనతా యువమోర్చ ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు బీజేవైం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నీలకంఠ పాండు తెలిపారు. ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, మాడ్గుల మండలాల్లో స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కుప్పలు తెప్పలుగా..

అంగన్‌వాడీలో కొలువులకు అధికంగా దరఖాస్తులు

287 పోస్టులు... 5277 దరఖాస్తులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

అంగన్‌వాడీలో ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టుల భర్తీకి నిరుద్యోగ మహిళల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చిపడ్డాయి. అంగన్‌వాడీలో ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టుల భర్తీకి 2017 డిసెంబర్ 24న ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరి 6 సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 287 పోస్టులకు 5277 దరఖాస్తులు వచ్చాయి. అందులో 62 అంగన్‌వాడీ పోస్టులకు 3461 దరఖాస్తులు వచ్చాయి. అలాగే 171 ఆయా పోస్టులకు 807 దరఖాస్తులు వచ్చాయి. 54 మినీ అంగన్‌వాడీ పోస్టులకు 959 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. మెయిన్ అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు అత్యధికంగా దరఖాస్తులు హయత్‌నగర్‌లో ప్రాజెక్టు పరిధిలో వచ్చాయి. కేవలం 7 పోస్టులకు 1149 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఒక పోస్టుకు 164 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 4 మినీ అంగన్‌వాడీ పోస్టులకు 242 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అలాగే ఇబ్రహీంపట్నంలో ఒకే ఒక్క పోస్టుకు 49 దరఖాస్తులు రావడం గమనార్హం. పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయంటే జిల్లాలో నిరుద్యోగ సమస్య ఏ మేరకు ఉందో వచ్చిన దరఖాస్తులను చూస్తే అర్థమవుతోంది.

చిన్న ఉద్యోగానికి బీటెక్, పీజీ, బీఈడీ చేసిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. ఉన్నత విద్య అభ్యసించిన మహిళలు ఖాళీగా ఉంటున్నారు. ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్నారు. చదువులకు తగిన ఉద్యోగాలు లభించని కారణంగా అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకున్నారు. వేతనం తక్కువైనప్పటికీ ప్రభుత్వం ఉద్యోగం కావడంతో.. అధిక సంఖ్యలో పోటీ పడుతున్నారు. స్థానికంగా ఉద్యోగం లభిస్తుండడంతో ఆసక్తి చూపుతున్నారు. టీచర్లు ఆయా పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణతగా ప్రభుత్వం నిర్ణయించింది. అయితే పదో తరగతి నుంచి మొదలుకొని పీజీ చేసిన వారు దరఖాస్తు చేసుకున్నారు.

అంగన్‌వాడీ పోస్టులు, వచ్చిన దరఖాస్తులివే..

ప్రాజెక్టు	పోస్టులు	వచ్చిన దరఖాస్తులు	అంగన్‌వాడీ టీచర్లు	వచ్చిన దరఖాస్తులు	మినీఅంగన్‌వాడీ టీచర్లు	వచ్చిన దరఖాస్తులు
అమనగల్లు	13	92	8	302	24	240
చేవెళ్ల	28	109	8	294	6	60
హయత్‌నగర్	26	183	7	1149	4	242
ఇబ్రహీంపట్నం	7	79	1	49	2	134
మహేశ్వరం	23	98	15	527	5	106
శేరిలింగంపల్లి	38	124	16	841	2	45
షాద్‌నగర్	36	122	7	299	11	132
మొత్తం	171	807	62	3461	54	959

షాద్‌నగర్‌లో నేడు 'ఆంధ్రజ్యోతి' ముత్యాల ముగ్గుల పోటీలు

శివదత్తా గార్డెన్స్‌లో ఏర్పాట్లు పూర్తి



ఏర్పాట్లు చేస్తున్న 'ఆంధ్రజ్యోతి' సిబ్బంది

షాద్‌నగర్‌టౌన్: ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, 'ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ముత్యాల ముగ్గుల పోటీలను ఆదివారం స్థానిక శివదత్తా గార్డెన్స్‌లో ఉదయం 9.00 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రజ్యోతి దినపత్రిక పీసీ ఇన్‌ఛార్జి ఎల్. మోహన్ రెడ్డి తెలిపారు. జెమిని టీ, టేస్ట్ పార్ట్‌నర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సెల్, హెల్త్ పార్ట్‌నర్ అమృతబిందు, అమృతరత్నల సౌజన్యంతో పట్టణానికి చెందిన స్పాన్సర్లు పాతూరి వెంకట్రావు, వీర్లపల్లి శంకర్, స్థల దాత పలబట్ల బాల్‌రాజ్‌గుప్త సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో విద్యార్థినులు, మహిళలే పాల్గొనాలని, రంగులు తదితర వస్తువులు వారే తెచ్చుకోవాలని తెలిపారు. ముగ్గు వేయడానికి 2 గంటల సమయం కేటాయిస్తారని, చుక్కల ముగ్గులకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తారని వివరించారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 5 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు, మరో ఐదు గురికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున కన్సొలేషన్ బహుమతులు అందిస్తామని తెలిపారు. పోటీలో పాల్గొనేవారు విధిగా ఉదయం 8.30 గంటల వరకు వేదిక వద్దకు చేరుకోవాలని ఆయన తెలిపారు.

నిరుద్యోగ సమస్యలపై బీజేపీ పోరాటం

తెలంగాణ విమోచన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్‌టౌన్: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యపై బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని బీజేపీ తెలంగాణా విమోచన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. శ్రీవర్ధన్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని సాయిరాజా ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను తెలపాలని సూచించారు. అలాగే పట్టణ సమస్యలు, రైతుల సమస్యలపై పోరాటం చేస్తూనే వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని అన్ని గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పార్టీ తాలూకా అధ్యక్షుడు దేపల్లి అశోక్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ నాయకులు అమడాపురం నర్సింహగౌడ్, నందిగామ వెంకటేష్, వెంకటేష్‌గుప్త, ఇస్నాతి శ్రీనివాస్, శివారెడ్డి, శ్రీను, హరీష్, హన్మంతు, లక్ష్మయ్యగౌడ్, మాణిక్యం, విష్ణు, గణేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్ సర్కార్‌కు అంతిమ గడియలు'

ఆమనగల్లు : రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అంతిమ గడియలు సమీపించాయని, ప్రజా విశ్వాసం కోల్పోయిన ఆ ప్రభుత్వం ఇక ఎంతో కాలం మనలేదని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ విలువలను కాలరాస్తూ నియంత పాలన కొనసాగిస్తున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి చరమ గీతంపాడేందుకు అన్ని వర్గాల ప్రజలు ఏకం కావాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. కడ్తాల మండలం అన్మాస్‌పల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మాటలతోనే కాలయాపన చేస్తుందితప్ప మూడున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి ఏమీ లేదని ఆరోపించారు.



బహుమతి అందజేస్తున్న
ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ టేనావతి

విద్యార్థులకు బహుమతి ప్రదానం

చేవెళ్ల : ఫర్హా కళాశాల ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయిలో నిర్వహించిన గాలి పటాల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ టేనావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు.

వంగసాగుకు సమయమిదే..

▸▸ సమగ్ర యాజమాన్య పద్ధతులు తప్పనిసరి

చేవెళ్ల : వంగ సాగుకు ఇది సరైన సమయం. సమగ్ర సస్యరక్షణ పోషక యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు వస్తాయని చేవెళ్ల ఏడీఏ దేవ్‌కుమార్ తెలిపారు. శీతాకాలపు పంటగా వంగ సాగు చేసుకోవచ్చన్నారు. రైతులు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించి మంచి దిగుబడులు సాధించాలని పలు సూచనలు చేశారు.

సాగు పద్ధతులు..

నెల రోజుల వయస్సున్న చలికాలం వంగ నారును నవంబర్ - డిసెంబర్‌లోనూ, వేసవి నారును ఫిబ్రవరి - మార్చి నెలల్లో నాటు కోవాలి. నీరు ఇంకే, అధిక సారవంతమైన నేలలు అనుకూలం, ఎకరాకు సూటి రకాలు 260 గ్రాములు, సంకరజాతి రకాలు 120 గ్రాములు విత్తనం అవసరం, వంగ రకాల్లో చారల వంగ అనుకూలం, దుక్కి సిద్ధం చేసుకునే సమయంలో ఎకరాకు 200 కిలోల చొప్పున వేపపిండి దుక్కిలో వేయాలి. బ్యాక్టీరియా ఎండుతెగులు ఉండే ప్రాంతాల్లో ఎకరాకు ఆరు కిలోల చొప్పున బ్లీచింగ్ పొడిని వేయాలి. రసం పీల్చు పురుగు ఆశించకుండా ఎకరాకు 10 కిలోల చొప్పున కార్బో ఫ్యూరాన్ గుళికలు వేసుకోవాలి. ఎకరాకు 6 నుంచి 8 టన్నుల పశువుల ఎరువు ఆఖరి దుక్కిలో వేయాలి. 24 కిలోల భాస్వరం (150 కిలోల సూపర్ ఫాస్ఫేట్), 24 కిలోలు పొటాష్ ఇచ్చే ఎరువు (40 కిలోలు ఎంవోపీ) చివరి దుక్కిలో వేసుకోవాలి. కలుపు రాకుండా నాటిన రెండు రోజుల్లోపు ఎకరాకు ఒక లీటర్ అలాక్లోర్ మందు పిచికారీ చేయాలి. నాటిన 25 నుంచి 30 రోజుల సమయంలో



రైతులు సాగు చేసిన వంగ పంట

గొర్రు లేదా గుంటకతో అంతర్ కృషి చేయాలి. నాటేముందు లేదా నాటిన వెంటనే నీరు పెట్టాలి. భూమిలో తేమను బట్టి శీతాకాలంలో 7 నుంచి 10 రోజులకు ఒకసారి నీటి తడులు ఇస్తే సరిపోతుంది.

సస్యరక్షణ చర్యలు..

మొవ్వ, కాయతొలుచు పురుగు, రసం పీల్చు (దీపపు, పురుగులు, పేను బంక, తెల్లదోమ) ఎర్రనల్లి, నులి పురుగులు (రూట్ నాట్ నెమోటోడ్స్), అలాగే ఆకుమాడు తెగులు, కాయకుళ్లు, వెర్రితెగులు (లిటిల్ లీఫ్), ఎండు తెగులు (బాక్టీరియల్ విల్ట్) లాంటి చీడపీడలు, తెగుళ్ల ఆశించే ఆవకాశం ఉంది. పురుగులు ఆశించిన కొమ్ములు, కాయలు తుంచి నాశనం చేయాలి. అంతర పంటలుగా ఉల్లి, బంతి, వెల్లుల్లి పంటలు వేసుకోవచ్చు. లింగాకర్షణ బుట్టలు ఎకరాకు నాలుగు చొప్పున ఏర్పాటు చేసుకుంటే పురుగుల ఉనికి, ఉధృతిని తెలుసుకుని సకాలంలో సస్యరక్షణ చర్యలు చేసుకోవచ్చు. తలనత్త ఆశించిన కొమ్మలను పురుగు ఆశించిన ప్రాంతం నుంచి ఒక అంగుళం కిందకు తుంచి నాశనం చేయాలి. అల్లిక రెక్కల పురుగులను మొక్కకు 2 చొప్పున పంట పెరిగే దశలో విడుదల చేయాలి. ట్రైకోగ్రామా బదనికలు ఎకరాకు 20 వేల చొప్పున విడుదల చేయాలి. బీటి మందు ట్రైకోడెర్మావిరిడీ కల్చర్‌ను ఎకరాకు రెండు మూడు కిలోలు చొప్పున దుక్కిలో వేయాలి. అయితే ఒక కిలో ట్రైకోటెర్మావిరిడీ కల్చర్‌ను 10 కిలోల వేపపిండి, 90 కిలోల పశువుల ఎరువుతో కలిపి 10 నుంచి 15 రోజులు నీడలో ఉంచి అపుడప్పుడు నీరు చల్లుతూ ఉంటే శిలీంద్రం అభివృద్ధి చెందుతుంది. దీన్ని వాడటం వల్ల భూమి నుంచి ఆశించే ఎండు, కళ్ల తెగులును నివారించుకోవచ్చని వివరిస్తున్నారు.

అధికారుల సలహాలు పాటించాలి



రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించి మంచి దిగుబడులు సాధించాలి. ఈ మాసంలో వంగ పంట వేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయి. పంట చేతికి వచ్చే సరికి మార్కెట్‌లో కూడా మంచి ధరలు ఉంటాయి. రైతులు కూరగాయలతో పాటు వంగ పంటను సాగు చేసుకోవాలి.

-దేవ్‌కుమార్,
ఏడీఏ, చేవెళ్ల



సమావేశంలో మాట్లాడుతున్న
సివిల్ సప్లయ్ అధికారి నాగలక్ష్మి

‘రేషన్ సరుకులు సకాలంలో పంపిణీ చేయాలి’

షాబాద్ : అర్హులకు సకాలంలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని చేవెళ్ల డివిజన్ సివిల్ సప్లయ్ అధికారి నాగలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉపతహసీల్దార్ శ్రీధర్‌తో కలిసి రేషన్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డీలర్లు ప్రతి నెల గడువులోపు డీడీలను చెల్లించి సరుకులను తీసుకోవాలని సూచించారు. లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో రేషన్ డీలర్లు మల్లేష్, నాగేష్, అంజయ్య తదితరులున్నారు.

నేడు చాకలి పోరుగర్జన

▸▸ జేఏసీ రజక సంఘం అధ్యక్షుడు దేవుని శర్వలింగం

చేవెళ్ల : ఈనెల 7వ తేదీన హైదరాబాద్ నగరంలోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే చాకలి పోరుగర్జన భారీ బహిరంగ సభకు వేలాదిగా రజకులు తరలిరావాలని జేఏసీ జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దేవుని శర్వలింగం, మాజీ డైరెక్టర్ జె.మల్లేశ్, చేవెళ్ల మండల అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల, మండలాలలోని రజకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

చేవెళ్ల : ఈ నెల 7వ తేదీన చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఉదయం 11 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ తెలిపారు.

నేడు బ్రాహ్మణ సంక్షేమ సంఘం సమావేశం

చేవెళ్ల : ఈనెల 7వ తేదీన శంకర్‌పల్లి మండల కేంద్రంలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించడం జరుగుతుందని సంఘం నియోజకవర్గ కార్యదర్శి సృజన్ తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ.. మండలంలోని బ్రాహ్మణులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

‘ఇంటి పన్నులు తగ్గించండి’

నార్సింగ్: పుప్పాల్‌గూడ పంచాయతీ పరిధిలోని కాలనీలలో పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని, పాత పద్ధతినే పన్నులు తీసుకోవాలని డిమాండ్ చేస్తు పలు కాలనీల వారు గ్రామ సభలో ఆందోళనకు దిగారు.



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

సమయానికి బస్సులు నడపాలని విద్యార్థుల ఆందోళన

షాబాద్ : బస్సులు సమయానికి నడపాలని విద్యార్థులు ఆందోళనకు దిగారు. శనివారం మండల పరిధిలోని సర్దార్‌నగర్ వద్ద బొంబాయి-బెంగళూరు లింక్ జాతీయ రహదారిపై ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు గంటసేపు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని కేసారం, మన్‌మర్రి, అంతారం, కక్కులూరు గ్రామాలకు వెళ్లే బస్సులు ఒక్కటి కూడా సమయపాలన పాటించడంలేదని మండిపడ్డారు. ఈ విషయమై షాద్‌నగర్ డిపో మేనేజర్ సత్తయ్యకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకుండా పోయిందన్నారు. డీఎం వచ్చే వరకు ధర్నాను విరమించేది లేదన్నారు. విషయం తెలుసుకున్న షాబాద్ ఎస్ఐ రవికుమార్ సంఘటన స్థలానికి వెళ్లి విద్యార్థులను, ఏబీవీపీ నాయకులను సముదాయించి ధర్నాను విరమింపజేశారు. ఆనంతరం డిపో మేనేజర్‌తో ఫోన్లో మాట్లాడారు. ఇక నుంచి బస్సులు సమయానికి వచ్చేలా చూస్తామని చెప్పారు. సమయపాలన పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కొడంగల్ ఎమ్మెల్యే రెవంత్‌రెడ్డిని శనివారం చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని రేవంత్‌రెడ్డితోపాటు చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి పి. కార్తీక్‌రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు. రెవంత్‌రెడ్డిని కలిసిన వారిలో డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్ స్వామి, చేవెళ్ల నియోజకవర్గం మీడియా సెల్ కన్వీనర్ పలుగుట్ట శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



రేవంత్‌రెడ్డితో చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు

నేడు భ్రమరాంబ మల్లికార్జునస్వామి కల్యాణం

▸▸ ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

మొయినాబాద్: శ్రీ సురకంటి చిలుకూరు భ్రమరాంబ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహకులు తెలిపారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.



మల్లికార్జున స్వామి

సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం

▸▸ నాగరకుంట సర్పంచ్ బర్క శివకుమార్



వినతిపత్రం అందజేస్తున్న
సర్పంచ్ శివకుమార్ తదితరులు

షాబాద్ : గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని నాగరకుంట సర్పంచ్ బర్క శివకుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగరకుంట గ్రామ పంచాయతీలో గ్రామ సభను నిర్వహించారు. అనంతరం గ్రామ సమస్యలపై కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

‘పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి’

షాబాద్ : రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని చందన్‌వెళ్లి సర్పంచ్ అంతమ్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని చందన్‌వెళ్లి గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి రైతు ప్రభుత్వ సబ్సిడీలను, సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నీరజ, సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.



పశువులకు టీకాలు వేస్తున్న
వైద్య సిబ్బంది



పదోన్నతిపై బదిలీ అయిన రామలింగారెడ్డికి సన్మానం

ఆమనగల్లు : పదోన్నతిపై ఏసీబీ సీఐగా బదిలీ అయిన ఆమనగల్లు ఎస్ఐ ఎల్లపురెడ్డి రామలింగారెడ్డికి శనివారం స్థానిక పీఎస్‌లో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ రవీంద్రప్రసాద్, ఆమనగల్లు ఎస్ఐ సురేశ్‌యాదవ్, కడ్తాల ఎస్ఐ సుందరయ్యలు రామలింగారెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. ఏఎస్ఐ యాదయ్య, హెడ్‌కానిస్టేబుల్ భాస్కర్‌రెడ్డి, పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

చెరువు కట్ట ధ్వంసంపై ఫిర్యాదు



మాడ్గుల : మండలంలోని గిరికొత్త పల్లి గ్రామం లోని 3233 సర్వే నెంబరు లోని రంగసముద్రం చెరువు కట్టను ధ్వంసం చేస్తున్నారని చెరువు కట్టను కాపాడి ఆధునీకరించాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ పాండునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. రంగ సముద్రం చెరువును వేల రూపాయలు ఖర్చు చేసి మిషన్ కాకతీయలో మరమ్మతులు చేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆ భూమిని కొన్న వ్యక్తి కట్టను ధ్వంసం చేస్తున్నాడని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీని మూలంగా అనేక మంది రైతులకు నష్టం జరుగుతుందని తహసీల్దార్‌తో వాపోయారు. వినతి పత్రం అందజేసిన వారిలో వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి, జంగయ్య, దామోదర్‌రెడ్డి, రాఘవరెడ్డి, సత్యనారాయణ, యాదయ్య, చంద్రారెడ్డి ఉన్నారు.

ఆమనగల్లు మండల పద్మశాలి సంఘం ఎన్నిక



అప్పం శ్రీను, రవి, ఆనంద్ కుమార్

ఆమనగల్లు : మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా అప్పం శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో శనివారం మండల పద్మశాలి సంఘం నాయకులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అప్పం శ్రీను, మార్కండేయ యువజన సంఘం అద్యక్షునిగా మామిడి శెట్టి రవి, పట్టణ పద్మశాలి సంఘం అద్యక్షునిగా మస్న ఆనంద్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. మూడు కమిటీల కార్యవర్గాలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీలను జిల్లా అద్యక్షుడు నిరంజన్, మండల నాయకులు అభినందించారు.

టీ-మాస్ మండల కమిటీ ఏర్పాటు



సురేశ్, శివశంకర్

ఆమనగల్లు : ఆమనగల్లు మండల టీ-మాస్ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో నిర్వహించారు. జిల్లా కన్వీనర్ సామేల్ అధ్యక్షతన మండల నాయకులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. టీ-మాస్ మండల ఛైర్మన్‌గా మస్కు సురేశ్ ,కన్వీనర్‌గా పిప్పళ్ల శివశంకర్ ,స్టీరింగ్ కమిటీ సభ్యులుగా పర్వతాలు ,సత్యం యాదవ్, రమేశ్, అంబన్న , విప్లవ సుధ, ముక్కెరి కృష్ణయ్య యాదవ్,రేవల్లి రాజు, దశరథంలు ,కమిటీ సభ్యులుగా శ్రీను, పెరికేటి యాదయ్య, మల్లేశ్, గోజి,నర్సింహ్మా, శివప్రసాద్, రామాంజనేయులు, ధినేష్, వీరయ్య, వెంకటేశ్వర్లు, రమేశ్, జంగయ్య, చత్రు నాయక్, మహేశ్ తదితరులు ఎన్నికయ్యారు.

లియో క్లబ్ ఆధ్వర్యంలో ఆట వస్తువుల పంపిణీ



వస్తువులు అందజేస్తున్న రాజేందర్

కడ్తాల్ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆమనగల్లు లియో క్లబ్ ఆధ్వర్యంలో వివిధ ఆట వస్తువులు సమకూర్చారు. విద్యార్థిని, విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు వాటిని కొనుగోలు చేసి అందజేశారు. లియోక్లబ్ అధ్యక్షుడు రాజేందర్‌యాదవ్ శనివారం సమకూర్చిన వాలీబాల్, చెస్, షటిల్, రింగ్‌బాల్, తదితర ఆట వస్తువులు హెచ్‌ఎం యాదయ్యతో కలిసి విద్యార్థులకు అందజేశారు. మండల బీసి సంఘం అధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేశ్, నాయకులు మహేశ్, రాజేందర్ గౌడ్, భగీరథ్, రాజేశ్, షపి, పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమంతోనే హక్కుల సాధన

» పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు నిరంజన్



సమావేశంలో మాట్లాడుతున్న నిరంజన్

ఆమనగల్లు : హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి పద్మశాలి కులస్థులంతా ఏకతాటిపై నిలిచి సంఘటిత పోరాటాలు సాగించాలని జిల్లా పద్మశాలి అధ్యక్షుడు ఉసికేమూరి నిరంజన్ పిలుపు నిచ్చారు. విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో పద్మశాలీలు మరింతగా ముందుకు రావాలని ఆయన కోరారు. పట్టణంలోని భక్త మార్కండేయ స్వామి దేవాలయ ఆవరణలో శనివారం మండల పద్మశాలి సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు నిరంజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో పద్మశాలీల సమస్యలు, చేనేత రంగం అభివృద్ధి, సంఘం బలోపేతం తదితర విషయాల గురించి చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఇతర వృత్తులు, కులాలకు అందిస్తున్న మాదిరిగా ప్రభుత్వం చేనేతకార్మికులు, పద్మశాలి కుటుంబాలకు చేయూతనందించి ఆదుకోవాలన్నారు. వృత్తి రక్షణ, మనుగడకు పద్మశాలిలు ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి ఎర్వ సత్యనారాయణ, జిల్లా నాయకులు గంజి వెంకటేశ్, శ్రీనివాస్, కేశవులు, మాకం వెంకటేశ్, చేనేత సంఘం అద్యక్షుడు గాజుల శ్రీనివాస్, మాజీ అద్యక్షుడు కోట కృష్ణయ్య, మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య , నాయకులు గుర్రం కేశవులు,కోట పెద్ద శ్రీను, ఎంగళి బాలకృష్ణయ్య ,అవ్వారి శివలింగం, అప్పం రాఘం, ఆంజనేయులు, అప్పి, డీలర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ రాస్తారోకో



ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తలకొండపల్లి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. స్థానిక అంబేద్కర్ భవనం నుంచి వివేకానంద విగ్రహం వరకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్‌కూడలీలో ప్రధాన రహదారిపై భైటాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న మంద కృష్ణను అరెస్ట్‌చేసి జైల్లో బందించడం ప్రభుత్వ నియతృత్వానికి నిదర్శనమన్నారు. అక్రమ కేసులు ఎత్తివేసి మంద కృష్ణను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షుడు విజయ్‌కుమార్, ఎమ్‌ఎస్‌ఎఫ్ అద్యక్షుడు శేఖర్, నాయకులు మహేశ్, కృష్ణ, కుమార్,కరణ్, రాజు, సుధాకర్, సురేశ్, గిరి, కరుణాకర్,రవి, శ్రీకాంత్, శ్రీశైలం, భాస్కర్, సురేశ్, కుమార్ పాల్గొన్నారు.

గుడుంబా బాధితులకు జీవనోపాధి కల్పించాలి



మాట్లాడుతున్న పీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్ గౌడ్

కడ్తాల్ : నాటు సారా నిషేధం మూలంగా ఉపాధి కోల్పోయిన అన్ని కుటుంబాలకు ప్రభుత్వం జీవనోపాధి కల్పించకపోవడం విచారకరమని పీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కేసులతో సంబంధం లేకుండా ప్రభుత్వ నిర్ణయంతో స్వచ్ఛందంగా సారా తయారీ, మానేసిన వారందరికి జీఈపిఆర్‌ఎస్ పథకం వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కడ్తాల మండలం వాస్‌దేవ్‌పూర్ గ్రామంలో శనివారం శ్రీనివాస్‌గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలు, తండాలలో గతంలో వందల కుటుంబాలు నాటుసారా కాసి విక్రయించి జీవనోపాధి పొందేవారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రభుత్వం సారాను పూర్తిగా నిషేధం విధిస్తూ తీసుకున్న నిర్ణయం హర్షదాయకమే అయినా ఈ పరిణామంతో ఉపాధి కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపడంలో ప్రభుత్వం ఆంక్షలు విధించడం సరైంది కాదన్నారు. 2015 జనవరి 1 నుంచి 2016 సెప్టెంబర్ 30 మధ్యలో సారా తయారీ కేసులు అయినవారికి మాత్రమే పునరావాస కల్పనకు ప్రభుత్వం తెచ్చిన జీఈపీఆర్‌ఎస్ స్కీం వర్తింపజేయడం ఎంత వరకు సమంజసమని శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల పరిధిలో నాటు సారా తయారికి సంబంధించి 400 కేసులు ఉంటే ప్రభుత్వ ఆంక్షల మూలంగా కేవలం 48మందికి మాత్రమే వర్తింప జేయడం మోసగించడమే నన్నారు. సర్పంచ్ నంద్యనాయక్, మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడు హీరాసింగ్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర యువజన విభాగం అద్యక్షుడు జైపాల్‌నాయక్, నాయకులు ప్రవీణ్, నర్సింహ పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రీడా పోటీలు

ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో శనివారం విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, చెస్, మ్యూజికల్‌చైర్, రన్నింగ్ పోటీలు నిర్వహించారు. కళాశాల వార్షికోత్సవం,గణతంత్ర్య దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పోటీ లను కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్‌జ్యోతి ప్రారంబించారు. విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. అధ్యాప కులు కృష్ణయ్య, వెంకటయ్య, శ్రీదేవి, శ్రీను, జైపాల్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. -(ఆమనగల్లు)

ఆమనగల్లు ఎస్ఐగా మల్లీశ్వర్



ఆమనగల్లు: ఆమనగల్లు ఎస్ఐగా మల్లీశ్వర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పని చేసిన రామలింగారెడ్డి పదోన్నతిపై హైదరాబాద్ ఏసీబీ సీఐగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హైదరాబాద్ గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ నుంచి మల్లీశ్వర్ ఆమనగల్లుకు వచ్చారు.

11 నుంచి వాలీబాల్ పోటీలు

మాడ్గుల : మాడ్గులలో బీజేవైఎమ్ ఆధ్వర్యంలో ఈనెల 11, 12 తేదీలలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు బీజేవైఎమ్ నాయకుడు నవీన్‌గౌడ్ శనివారం తెలిపారు. వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించే పోటీలలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

తలకొండపల్లి : తలకొండపల్లిలో లక్ష్మీనర్సింహ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలలో పాల్గొనదలిచిన జట్లు ఎంట్రీ ఫీజు రూ.300లు చెల్లించాలని చెప్పారు. పోటీలలో విజేతలైన జట్లకు మొదటి బహుమతి రూ.7,116, రెండవ బహుమతి రూ.4,116లతో పాటు జ్ఞాపికలను అందజేయడం జరుగుతుందని ఆసక్తి కలిగిన జట్లు 9912722467 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పోలీస్ సిబ్బంది పరేడ్



పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో శనివారం ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల మండలాల పోలీస్ అధికారులు, సిబ్బందికి పరేడ్ నిర్వహించారు. ఆమనగల్లు సీఐ రవీంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ, ప్రజ సంబంధాల మెరుగు,శాంతిభద్రతల పరిరక్షణ గురించి ఎస్సైలు,పోలిస్ సిబ్బందికి సిఐ పలు సూచనలు ఇచ్చారు. ఆమనగల్లు ఎస్సై రామలింగారెడ్డి, కడ్తాల ఎస్సై సుందరయ్య, తలకొండపల్లి ఎస్సై సురేష్‌యాదవ్ పాల్గొన్నారు.
- (ఆమనగల్లు)

గాలికుంటు నివారణ టీకాలు

తలకొండపల్లి : మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు.్ల పశువైద్య అధికారి డాక్టర్ అగ్నివేష్ ఆధ్వర్యంలో 462 ఆవులకు టీకాలు వేశారు.

ఇబ్రహీంపట్నం

ఏఈవోల సంఘం డైరీ ఆవిష్కరణ



ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం 2018 నూతన సంవత్సర డైరీని శనివారం జిల్లా వ్యవసాయాధికారి ఎస్.గీతారెడ్డి ఆవిష్కరించారు. నగరంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు వి.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రఘు, శ్రావణ్‌కుమార్ తదితరులున్నారు.

నెరవేరనున్న 'డబుల్' కల..

ఎట్టకేలకు స్థలసేకరణ
లింగంపల్లి గేటువద్దే ఇళ్లనిర్మాణాలు
దరఖాస్తులు వేలల్లో..
మొదటి విడత 100 గృహాల నిర్మాణం

మంచాల : మండలంలో డబుల్ బెడ్‌రూం కలనెరనుంది. నిరుపేదల మూడున్నరేళ్ల నిరీక్షణకు త్వరలోనే తెరపడనుంది. ఇళ్లనిర్మాణాల కోసం ఎట్టకేలకు స్థలసేకరణ పూర్తయింది. వివరాలిలా ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం పథకాన్ని అమలులోకి తేవడంతో మంచాల మండల పరిధి వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు మూడేళ్లక్రితం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ పథకంలో ప్రభుత్వమే స్థలాన్ని సేకరించి లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కాగా గ్రామాల యూనిట్‌గా కాకుండా మండలం ప్రాతిపదికగా తీసుకోవడంతో స్థలసేకరణ ఇబ్బందిగా మారింది. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకోసం అనువైన స్థలాన్ని సేకరించేందుకు రెవెన్యూ యంత్రాంగం అన్వేషణ చేపట్టింది. ఈ క్రమంలో లింగంపల్లి గేటు వద్ద సర్వేనెం. 100లో ప్రభుత్వ భూమిని గుర్తించారు. ఇట్టి భూమిస్వాధీనానికి అనేక అవాంతరాలు ఎదురుకాగా స్థానిక నేతలతో పాటు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కొలిక్కివచ్చింది. ఇళ్ల నిర్మాణం కోసం మొత్తం 6ఎకరాల భూమిని సేకరించిన రెవెన్యూ యంత్రాంగం సర్వేపనులు, హద్దురాళ్ల నిర్ధారణ తదితర పనులన్నీ పూర్తిచేశారు. మరో పదిరోజుల్లో నిర్దేశిత స్థలంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకోసం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసింది. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టరు కూడా ఇళ్లనిర్మాణానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో మరి కొద్దినెలల్లోని పేదోడి సొంతింటికల నెరవేరడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే భూసేకరణతో భూమిని కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలంటూ విజ్ఞాపనలు వస్తున్నాయి. లబ్ధిదారులతో పాటు మాకు కూడా డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నారు. డబుల్ బెడ్ రూం పథకం ప్రకటనతో మంచాల మండలంలో దరఖాస్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. నిర్మాణాలు ప్రారంభమైతే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. నిర్దేశిత స్థలంలో ఎకరాకు 40 చొప్పున 6 ఎకరాల్లో 240 ఇళ్లు నిరించే అవకాశం ఉంది. జీ ప్లస్ వన్ ప్రాతిపదికన మొదటి విడతలో కేవలం 100 డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరి వేలల్లో ఉన్న లబ్దిదారులందరికీ విడతలవారీగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే ఎంతసమయం పడుతుందో అని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అందరికీ ఇక్కడే అంటే సేకరించిన స్థలం కూడా సరిపోని పరిస్థితి నెలకొంది.



ఇళ్ల నిర్మాణాలకు ఎంపికచేసిన స్థలం

తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి..



స్థల సేకరణకే ఇంత సమయం పట్టింది. మరి ఇళ్లు నిర్మించడానికి ఎన్నేళ్లు పడుతుందో అధికారులు స్పష్టం చేయాలి. ఇంకా ఆలస్యం తగదు. తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాలి.

-వైస్‌ఎంపీపీ దన్నెబాషయ్య, మంచాల

నిరుపేదలంరికీ డబుల్ బెడ్‌రూం..



అర్హులైన నిరుపేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉంది. మంచాల మండలంలో స్థలసేకరణ కొంచెం ఇబ్బందిగా మారింది. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో స్థలసేకరణ పూర్తయింది.

-దండేటికార్ రవి, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్

గ్రామం యూనిట్‌గా ఇళ్లు నిర్మించాలి..



అందరికీ ఒకేచోట ఇళ్ల నిర్మాణంతో నిరుపేదలు ఉపాధికోల్పోతారు. స్థలసేకరణ ఇబ్బందిగా మారుతుంది. గ్రామం యూనిట్‌గా డబుల్‌బెడ్‌రూం పథకం అమలుచేయాలి. సొంతంగా స్థలం ఉన్న నిరుపేదలకు అక్కడే ఇళ్లుకట్టివ్వాలి.

-చీరాల రమేష్, టీడీపీ జిల్లాఉపాధ్యక్షుడు



ఉప్పరిగూడలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో మాట్లాడుతున్న చంద్రునాయక్

విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనాలి

ప్రొఫెసర్ చంద్రునాయక్

ఇబ్రహీంపట్నం: విద్యార్థులు చదువుతోపాటు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సేవలు అందించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రొ.ఆర్.చంద్రునాయక్ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల పరిధి ఉప్పరిగూడలో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం బాలికల శీతాకాల ప్రత్యేక శిబిరంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తను పారబోయకుండా చూడాలని మురుగు కాలవల్లో మురుగు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యంపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చాలా మంది ఆరోగ్యాన్ని నిర్లక్షం చేయడంతోనే వైద్యానికి ఎక్కువ డబ్బులు ఖర్చు చేస్తున్నారని ముందు జాగ్రత్తలు తీసుకుంటే ఆ పరిస్థితి రాదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉందనేది తెలుసుకోవాలని అన్నారు. గ్రామ ప్రజలతో మమేకమై పలు కార్యక్రమాలు చేపట్టాలని విద్యార్థులకు పిలపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.కేశవరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.జి.వనజాత, సర్పంచ్ పోరెడ్డి సుమతీ అర్జున్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే శేరిగూడలో బాలికల శీతకాల శిబిరంనుకూడా ఆయన ప్రారంభించారు.

'దుకాణాల్లో సీసీ కెమెరాలు పెట్టుకోండి'

యాచారం : దుకాణాల్లో చోరీలు జరగక్కుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని. ఏదేని సంఘ వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే తమకు వెంటనే సమాచారమందించాలని యాచారం సీఐ కె.చంద్రకుమార్ దుకాణాదారులకు సూచించారు. నేను సైతం అనే కార్యక్రమం కింద శనివారం మాల్‌లో దుకాణాదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తమ సిబ్బంది 24 గంటల పాటు పహరా కాస్తున్నారన్నారు.

అట్టహాసంగా కొనసాగుతున్న క్రీడలు

యువతలో స్ఫూర్తి నింపుతున్న ఎంకేఆర్ ఫౌండేషన్

ఇబ్రహీంపట్నం: గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలనే లక్ష్యంగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఎంకేఆర్) ఫౌండేషన్ ఇబ్రహీంపట్నంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. పది రోజులుగా జరుగుతున్న ఈ పోటీల్లో కబడ్డీలో 99 టీంలు, వాలీబాల్‌లో 97 టీంలు పాల్గొనగా ఇప్పటికే 160 టీంలు ఆడాయి. ఆదివారం క్వార్టర్ ఫైనల్స్ ఆడనుండగా సోమవారం ఫైనల్స్ ఆడతారు. నియోజకవర్గ పరిధిలోని మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలతోపాటు ఇబ్రహీంపట్నం, పెద్దఅంబర్‌పేట్ నగర పంచాయతీలనుంచి వందల సంఖ్యలో క్రీడాకారులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రతినిత్యం సాయంత్రం 4 గంటలనుంచి రాత్రి 10 గంటల వరకు క్రీడలు కొనసాగుతున్నాయి. రాత్రి వేళలో ఫ్లడ్‌లైట్ల వెలుగులో యువత ఉత్సాహంగా ఆడుతున్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు, క్రీడా సామాగ్రి ఇచ్చి పోత్సహిస్తున్నారు. గతేడాది పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగార్థులకు ఎంకేఆర్ ఫౌండేషన్ ఇచ్చిన శిక్షణతో 156 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన విషయం విదితమే. వారంతా శిక్షణ పూర్తి చేసుకుని ఫిబ్రవరి నుంచి విధుల్లో చేరనున్నారు. కలెక్టర్ రఘునందన్‌రావు, సీనియర్ ఐపీఎస్ అధికారి బి.శివధర్‌రెడ్డి, రాచకొండ సీపీ మహేష్ భగవత్ ఈ ఫౌండేషన్ చేస్తున్న కృషిని శ్లాఘించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో గ్రూప్-2 అభ్యర్థులకు శిక్షణనిచ్చారు. అలాగే గురుకుల పాఠశాలల ఉపాధ్యాయ శిక్షణనిచ్చి ఫౌండేషన్ తనవంతుగా సహకారం అందించింది.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి(ఫైల్)

యువతలో స్ఫూర్తి నింపేందుకే..



చదువుకున్న యువతను పోత్సహిస్తూనే క్రీడల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఈ కార్యక్రమం తీసుకున్నాం. మరోసారి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకోసం ప్రభుత్వం నోటిపికేషన్ విడుదల చేయనున్నందున తిరిగి ఉద్యోగార్థులకు శిక్షణనిప్పించాలని నిర్ణయించాం.

- మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి
ఎంకేఆర్ ఫౌండేషన్ చైర్మన్

పోత్సాహం ఉంటే మరిన్నిక్రీడల్లో పాల్గొంటాం..



క్రీడలంటే మాకు ఎంతో ఇష్టమైనా వేదిక లేని కారణంగా ముందుకు పోలేకపోతున్నం. ఎంకేఆర్ ఫౌండేషన్ క్రీడా పోటీలు ఏర్పాటుచేయడంతో తాను స్నేహితులమంతా ఇక్కడ క్రీడల్లో పాల్గొనే అవకాశం వచ్చింది. పోత్సాహం ఉంటే జిల్లా, రాష్ట్ర స్థాయిలోకూడా పాల్గొంటాం.

-హరికృష్ణ, ఎల్లమ్మతండా



ఖాళీబిందెలతో నీటి కోసం వెళుతున్న గిరిజనులు

తండాల్లో తాగునీటి గోస

పట్టించుకోని అధికారులు

యాచారం : మండలపరిధి బొల్లిగుట్టతండా, ఏనెకింది తండాలలో నెల రోజులుగా తాగునీటి కోసం నానా గోస తీస్తున్నారు. నీటి ఎద్దడి తీర్చాలని సంబందిత అధికారుల దృష్టికి వచ్చినా పట్టించుకోవడం లేదని గిరిజనులు ఆందోళన చెందారు. బొల్లిగుట్టతండాలో నీటి తొట్టి ఉన్నా దాంట్లో నీరు పెట్టడం లేదని గిరిజనులు వాపోయారు. కృష్ణానీరు ఆరునెలలుగా పంపిణీ కావడం లేదని ఏనెకింది తండా వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.కాగా, అంగన్‌వాడీ భవనం నిర్మాణం పనులు కేవలం పిల్లర్ల వరకే పరిమితమయ్యాయి. నిధులున్నా భవనం పూర్తి చేయడంలో అధికారులు మెతక వైఖరి అవలంబిస్తున్నారని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ భవనం అద్దెభవనంలో కొనసాగుతుంది.

అధ్వానంగా మురుగు కాలువలు

పి.అంజయ్య, యాచారం మండల టీమాస్ సభ్యుడు

శనివారం టీమాస్ బృందం బొల్లిగుట్టతండాను సందర్శించగా తాగునీటి కోసం తాగునీటి గిరిజనులు పడుతున్న బాధలు గమనించాం. పంచాయతీకి రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న తండాలో గిరిజనులు నీళ్లకోసం పడరాని పాట్లు పడుతుండడం బాధాకరం. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తెస్తాం.



సమీక్షలో పాల్గొన్న ఎస్టీ కమిషన్ సభ్యురాలు, అధికారులు

అత్యాచార బాధితులకు త్వరగా న్యాయం చేయాలి

ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయా చింతమన్ ఇవంతే

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

అత్యాచార బాధితులకు త్వరగా న్యాయం అందించాలని ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయా చింతమన్ ఇవంతే అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్షలో ఎస్టీ అత్యాచార బాధితుల గురించి తెలుసుకున్నారు. అత్యాచారం బాధితులకు సత్వర న్యాయంతో పాటు పరిహారం అందేలా చూడాలని తెలిపారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని చెప్పారు. గిరిజన తండాలో తాగునీరు, రోడ్లు పారిశుధ్యం తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులకు కేటాయించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధికి ప్రవేశపెట్టిన పథకాలపై తండావాసులకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగపరుచుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాల గురించి ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రఘునందనరావు మాట్లాడుతూ, జిల్లాలో 25 లక్షల జనాభ ఉండగా అందులో 1.38 లక్షల మంది ఎస్టీలు ఉన్నారన్నారు. జిల్లాలో 6 ప్రీ మెట్రిక్, 7 పోస్టు మెట్రిక్‌తో పాటు ఒక ఆశ్రమ పాఠశాల కొనసాగుతుందని చెప్పారు. 2016-17 సంవత్సరంలో పదోతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం, దుస్తులు, పుస్తకాలు, ప్రీ, పోస్టు మెట్రిక్ ఉపకారవేతనాలు అందిస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకం ద్వారా విదేశీ విద్యను ప్రోత్సహిస్తున్నామనీ, 2014-15 సంవత్సరం నుంచి ఇప్పటివరకు 11 మంది అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గుడుంబా మానేసిన గిరిజన కుటుంబాలకు పునరావాసం కల్పిస్తున్నట్లు, ఇప్పటివరకు స్వయం ఉపాధి ద్వారా 134 మందికి రూ. 2.62 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. అలాగే అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ పథకాలను అందించడానికి జిల్లా యంత్రాంగం కృషిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ సందీప్ సాండిల్య, డీఆర్వో భవాని శంకర్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి రమాదేవి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మా ప్లాట్లు మాకు ఇప్పించండి

కలెక్టర్ రఘునందన్‌రావుకు వీవీఆర్ వెంచర్ బాధితుల వినతి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

తమ ప్లాట్లు తమకు ఇప్పించేలా చూడాలని వీవీఆర్ వెంచర్ బాధితులు జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావును కోరారు. కొత్తూరు మండలం పరిధిలో వీవీ వెంచర్‌లో ఐదేళ్ల క్రితం ప్లాట్లను కొని రిజిస్టేషన్ చేసుకున్నట్లు తెలిపారు. వెంచర్ యజమాని రైతుల వద్ద భూమి కొనుగోలు చేసి వారికి పూర్తిస్థాయిలో డబ్బులు ఇవ్వలేదని చెప్పారు. రైతులు హద్దురాళ్లు తొలగించి దుక్కులు దున్ని పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. వెంచర్ యజమానిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అతడిపై కేసు నమోదై జైలుకు వెళ్లాడని వివరించారు. రూపాయి రూపాయి కూడబెట్టి ప్లాట్ కొన్న తమకు అన్యాయం జరిగిందని వివరించారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నా.. ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఎస్‌పీవోప కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీ అధ్యక్షులుగా ఎస్.జ్యోతి, కె. ఉమారాణి, కార్యదర్శిగా డి.మల్లేష్, కోశాధికారిగా రాజేశ్వరీ, ప్రధాన కార్యదర్శులుగా సంతోష్, జి. మనోహర్, సైదయ్య ఎన్నికయ్యారు.



జిల్లా కలెక్టరేట్ వద్ద బాధితుల

ఆహారభద్రత కార్డులు.. లేనట్టేనా?

- ‘ఆధార్’ ఉంటే చాలా?
- ఆహార భద్రత కార్డు అవసరం లేదా?
- మూడేళ్లుగా ఊరిస్తున్న సర్కార్
- నగదు బదిలీ యోచన?
- నిరాశలో వినియోగదారులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

తెలంగాణ సర్కార్ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లయినా ఆహార భద్రత కార్డుల అడ్రస్సే లేకుండా పోయింది. ఇదిగో ఇస్తున్నాం.. అదిగో ఇస్తున్నాం అంటూ ఊరించిన సర్కార్ ఆ దిశగా దృష్టి సారించలేకపోవడంతో ఈసారికి ఆహార భద్రత కార్డులు లేనట్టేనని తేలిపోతోంది. దీంతో వినియోగదారులు ఆహార భద్రత కార్డులపై పెట్టుకున్న ఆశలు సన్నగిల్లిపోతున్నాయి.

‘సాధ్యమైనంత త్వరలో అర్హులందరికీ ఆహార భద్రత కార్డులు ఇస్తాం’ ఇందుకు సంబంధించిన కసరత్తు వేగంగా జరుగుతోంది’ అని సర్కార్ అధికారంలోకి వచ్చిన కొత్తలో ప్రకటించింది. ఇప్పటికీ మూడున్నరేళ్లు గడచిపోతున్నా నేటికీ ఆహార భద్రత కార్డుల ఊసే లేదు. ఇటీవల రేషన్ బియ్యానికి నగదు బదిలీ అంశాన్ని ప్రభుత్వం తెరపైకి తేవడంతో ఆహార భద్రత కార్డులు ఇస్తారా? ఇవ్వరా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మొత్తం ఆహార భద్రతకార్డులు 1112503 ఉన్నాయి. అందులో అంత్యోదయ కార్డులు 77938 ఉండగా అన్నపూర్ణ కార్డులు 175 ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో అంత్యోదయ ఆహార భద్రత కార్డులు 35,333 ఉన్నాయి. అందులో గ్రామీణ ప్రాంతంలో 30,295, జీహెచ్‌ఎంసీ పరిధిలో 5038 కార్డులు ఉన్నాయి. 919 రేషన్‌షాపుల ద్వారా లబ్ధిదారులకు 92,974 యూనిట్లను అందజేస్తున్నారు. అలాగే ఆహారభద్రత కార్డులు 482647 ఉన్నాయి. అందులో గ్రామీణ ప్రాంతంలో 302708 కార్డులు ఉండగా జీహెచ్‌ఎంసీ పరిధిలో 179939 కార్డులున్నాయి. కార్డుదారులకు 16,32,677 యూనిట్లను అందజేస్తున్నారు. అన్నపూర్ణ కార్డులు కేవలం గ్రామీణ ప్రాంతంలోనే ఉన్నాయి. ఈ కార్డుల ద్వారా 45 యూనిట్లు పంపిణీ చేయడం జరుగుతుంది. రంగారెడ్డి జిల్లాలో మొత్తం 11033.167 మెట్రిక్ టన్నుల బియ్యం నెలకు అందజేస్తుంది. అందులో గ్రామీణ ప్రాంతంలో 7226.501 మెట్రిక్ టన్నులు కాగా జీహెచ్‌ఎంసీ పరిధిలో 3806.666 మెట్రిక్ టన్నులను అందిస్తుంది. ఆహార భద్రత కార్డుపై ఒకరికి 6 కిలోల చొప్పున రూపాయి ధరపై కుటుంబంలో ఎంత మంది ఉంటే అన్ని కిలోలను పంపిణీ చేస్తుంది. అన్నపూర్ణ ఆహార భద్రత కార్డుపై 10 కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నారు. అంత్యోదయ ఆహార భద్రత కార్డుపై 35 కిలోల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. అదేవిధంగా వికారాబాద్ జిల్లాలో 588 రేషన్ షాపులు, మేడ్చల్ జిల్లాలోని 636 రేషన్ షాపుల ద్వారా ప్రతి నెలా పేదలకు బియ్యం సరఫరా జరుగుతుంది. ఉమ్మడి జిల్లాలో దుకాణాల ద్వారా వీరికి ప్రతి నెలా అవసరమైన బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ పంపిణీ చేస్తుంది. ఆహార భద్రత కార్డులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం సర్వే కూడా చేసింది. జిల్లాల విభజనకు ముందు ఆహార భద్రత కార్డుల స్లిప్‌లు పంపిణీ చేసింది. జిల్లాల విభజన తర్వాత జిల్లాల కోడ్ మారడంతో ఆహార భద్రత కార్డులను పంపిణీ చేయకుండా నిలిపివేశారు. జిల్లాలు ఏర్పడి ఏడాదిన్నరవుతున్నా నేటికీ ఆహార భద్రత కార్డులు పంపిణీ కాలేదు. ఏ సంక్షేమ పథకంలోనైనా లబ్ధిదారులకు ఎంపికకు ఆహార భధ్రత కార్డులనే ప్రామాణికంగా తీసుకుంటుండంతో ఇటు కాత్త కార్డులు కాక, అటు పాతకార్డులు లేక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎంతో మంది పేదలకు ఇప్పటికీ ఆహార భద్రత కార్డులు లేవు. కొత్త కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు.

కార్డుల రకాలు	రంగారెడ్డి	వికారాబాద్	మేడ్చల్	మొత్తం
ఆహార భద్రత కార్డులు	4,82,647	1,68,352	4,61,504	11,12,503
అంత్యోదయ ఆహార భద్రత కార్డులు	35333	24262	18343	77938
అన్నపూర్ణ ఆహార భద్రతకార్డులు	45	18	112	175
మొత్తం కార్డులు	5,18,025	1,92,632	4,79,959	11,90,616

పనిచేయని పాత కార్డులు..

గత ప్రభుత్వం జారీచేసిన రేషన్ కార్డులు పనిచేయడం లేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఆహార భద్రత కార్డులను అందివ్వాలని నిర్ణయిం తీసుకుంది. ఆహార భద్రతకార్డులకు సంబంధించిన డూప్లికేట్ ధృవ పత్రాలను మొదట్లో అందజేశారు. దాని ప్రకారం రేషన్ స్లిప్‌లను ఇచ్చారు. తర్వాత నంబర్లను ఎంట్రీ చేసి ఆ నంబర్ల ప్రకారం రేషన్ సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ప్రస్తుతం పాస్ విధానం ద్వారా రేషన్ సరుకులను అందజేస్తున్నారు. ఈ పాస్‌కు ఆధార్‌ను అనుసంధానం చేశారు. ఆధార్ ఉంటే చాలంటున్నారు. దీంతో కొత్తగా ఇవ్వాల్సిన ఆహార భద్రత కార్డులు ఇస్తారా? ఇవ్వరా అనే విషయం తెలిసిరావడం లేదు.

బియ్యం ఒక్కటే..!

గత ప్రభుత్వంలో రేషన్ షాపుల ద్వారా 9 సరుకులను పంపిణీ చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నెల నెలా కోత విధిస్తూ చివరకు ఒక్క బియ్యం మాత్రమే అందిస్తోంది. మొదట్లో చక్కెర, నూనె, గోధుమలు, కందిపప్పు, చింతపండు, ఉప్పు, తదితర వస్తువులు రేషన్ షాపుల్లోనే సబ్సిడీపై తీసుకెళ్లేవారు. ప్రస్తుతం ఒక్కటిగా అన్ని సరుకులు బందయ్యాయి. పేదలు బియ్యం మినహా అన్ని సరుకులను బయట కొనాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక ముందు బియ్యానికి కోత విధించి నగదు బదిలీ చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. రేషన్ షాపుల ద్వారా అన్ని రకాల సరుకులను అందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

మరుగుదొడ్లను త్వరగా పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఎం.రఘునందన్‌రావు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమ అమలు తీరుపై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా ఎంపికచేసిన గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాన్నారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో చేపట్టిన పనులలో పురోగతి లేని మండల అధికారులపై సీసీఏ రూల్స్ ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. పూర్తి చేసిన పనుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు, చెక్‌డ్యామ్‌లు, కిచెన్‌షెడ్లు, పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిపై గ్రామాల వారీగా నివేదిక అంద జేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రత్యామ్నయ ఉపాధి కల్పించని గుడుంబా తయారీ దారులకు వెంటనే ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 2013-14, 2014-15, 2015-16, సంవత్సరాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఆర్థిక సహాయం కోసం అందించిన రుణాలకు సంబంధించిన యుటిలైజెషన్ సర్టిఫికెట్స్ సమర్పిచాలని ఆదేశించారు. 2016-17 సంవత్సరంలో విడుదల చేసిన రుణాలపై సమీక్షించారు. రాయితీపై అందించిన గొర్రెలను పోషించుకుంటున్నదీ.. లేనిది ఎంపీడీవో ప్రతి గ్రామాన్ని సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సీడీపీ ఎంపీ ల్యాండ్స్ నిధులతో చేపట్టిన పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 1, 2016 నుంచి డిసెంబర్ 31,2017 మధ్యకాలంలో మృతి చెందిన వారి వివరాలను (మరణించిన వ్యక్తి బ్యాంకు అకౌంట్, బ్యాంకు పేరు) గ్రామ పంచాయితీల వారీగా ఈ నెల 12 లోపు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో రాజేశ్వర్, సీపీవో లలిత్‌కుమార్, డీపీవో పద్మజ, అదనపు పీడీ ఉమా రాణి, హౌసింగ్ అధికారి బలరామ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎవరి కోసం మృగవని జోన్

కాంగ్రెస్ పార్టీ నేత కార్తీక్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి)

ఎవరి ఆస్తుల విలువను పెంచేందుకు రంగారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలను మృగవాణి జోన్‌గా ప్రక టించారని చేవేళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ నేత కార్తీక్‌రెడ్డి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీవో 111ను రద్దు చేస్తామని గతంలో చెప్పిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా రంగారెడ్డి జిల్లాలోని మరిన్ని గ్రామాలను ఏకో సెన్సిటీవ్ జోన్ కిందకు తీసుకురావటంలో ఆంతర్య మేమిటని ప్రశ్నించారు. ఈ విషయమై శనివారం గాంధీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రంగారెడ్డి జిల్లా అన్నిరకాలుగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తి దెబ్బతింటుందని, సాధారణ నిర్మాణాలకూ స్థానిక ప్రజలు అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితులు నెల కొంటాయని ఆందోళన వ్యక్తంచేశారు. మృగవాణి ప్రాజెక్టు పై చిత్తశుద్ధి ఉంటే ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా ఆందోళనలను ఉధృతం చేస్తామని, త్వరలో బహిరంగసభ ఏర్పాటుచేసి ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేస్తామన్నారు.

‘ఆయుత ధర్మ దీక్ష’ ను

విజయవంతం చేయాలి : తాహేర్ అలీ

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని(ఓపీఎస్) పునరుద్ధరించాలని కోరుతూ నేడు గజ్వేల్‌లో నిర్వహించ తలపెట్టిన ఆయుత ధర్మదీక్ష కార్యక్రమానికి ఉపాధ్యాయులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కంట్రీబ్యూటరీ పెన్షన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ తాహేర్ అలీ కోరారు. ఈ సందర్భంగా శనివారం కార్యనిర్వాహక వర్గంతో సమావేశమయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ విధా నాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అశోక్, దర్శన్‌గౌడ్, జిల్లా నాయకులు క్రిష్ణ, బషీర్, రాముశర్మ, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, మహేందర్, పరమేష్, బ్రహ్మచారి, పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

చేవెళ్ల : మతిస్థిమితం లేని వ్యక్తిని పోలీసులు శనివారం తల్లిదండ్రులు అప్పగించారు. శంకర్‌పల్లి సీఐ శశాంక్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మోకిల గ్రామంలో ఒక వ్యక్తి మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడని గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. శుక్రవారం రాత్రి పోలీసులు ఆ వ్యక్తిని పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, బాణాపూర్ గ్రామానికి చెందిన సాన బీమేష్‌గా గుర్తించారు. బీమేష్ మతిస్థిమితం సరిగ్గా లేక పోవడంతో మూడు రోజులుగా శంకర్‌పల్లి పరిసరాల్లో తిరుగుతున్నాడన్నారు. బీమేష్‌ను శనివారం ఉదయం పోలీసులు తండ్రి గడిలింగప్పకు అప్పగించడం జరిగిందని సీఐ శశాంక్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మతిస్థిమితం లేని వ్యక్తి తండ్రికి అప్పగిస్తున్న పోలీసులు

మహేశ్వరం శంషాబాద్

ఎస్సీ, ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన డా. ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ శనివారం కలిసి పుష్పగుచ్ఛాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాదిగ ఉద్యమ నేతలకే కేసీఆర్ పెద్దపీట చేశారని చెప్పారు. కార్యక్రమంలో రాచమల్ల రమేష్ పాల్గొన్నారు.

-శంషాబాద్‌రూరల్



ఎంపీటీసీ ఎన్నిక ఏకగ్రీవం

శంషాబాద్‌రూరల్: మండల పరిధిలోని కోత్వాల్‌గూడ ఎంపీటీసీగా కరుణం అనురాధ ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శ్రీనివాస్ శనివారం సర్టిఫికేట్ అందజేశారు. ఎంపీటీసీ మాణెమ్మ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఉప ఎన్నికకు ఒకే నామినేషన్ రావడంతో కరుణం అనురాధ ఎంపీటీసీగా ఎంపికైనట్లు ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఇండిపెండెంట్ అభ్యర్థిని బరిలో దింపి ఏకగ్రీవం చేసినట్లు తెలుస్తోంది.

'వీధి లైట్లను వెంటనే ప్రారంభించాలి'

మహేశ్వరం: మండల పరిధిలోని తుక్కుగూడలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను ప్రారంభించాలని టీమాస్ జిల్లా నాయకుడు అన్నారు. శనివారం తుక్కుగూడలో టీమాస్ ఆధ్వర్యంలో స్ట్రీట్ లైట్ల పనితీరుపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో యాదగిరి, శేఖర్, మహేష్, నర్సిహా, సురేష్ పాల్గొన్నారు.

నవనిర్మాణ్ యూత్ ఆధ్వర్యంలో రేపు ముగ్గుల పోటీలు

కందుకూరు: రేపు కొత్తూరు గ్రామ నవనిర్మాణ్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు రవికిరణ్‌రెడ్డి తెలిపారు. శనివారం కందుకూరులో ఆయన సంక్రాతిని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం ఉదయం 10గంటలకు ముగ్గల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థినీలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దెబ్బడగూడ మాజీ సర్పంచ్ మృతి



వెంకట్‌రెడ్డి (ఫైల్)

కందుకూరు: మండల పరిధిలోని దెబ్బడగూడ మాజీ సర్పంచ్ ఎల్మటి వెంట్‌రెడ్డి(75) అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందాడు. 1995కు ఆగష్టు ముందు ఐదు సార్లు ఆ గ్రామ పంచాయితీకి ఏకగ్రీవంగా ఎన్నికై ప్రజలకు ఎనలేని సేవలందించిన ఆయన మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛ్చాయలు అలుముకున్నారు. మధ్యాహ్నం గ్రామంలో జరిగిన అంత్యక్రీయలల్లో ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, ఎంపీపీ అశోక్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహరెడ్డి, స్థానిక సర్పంచ్ డి.జంగయ్య, ఎంపీటీసీ శ్రావణి, నాయకులు భాస్కర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎస్. సురేందర్‌రెడ్డి, కృష్ణానాయక్, మాధవరెడ్డి, లక్ష్మినర్సింహరెడ్డి, పాండు, సత్యనారాయణ, సత్త్యయ్య, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నత్తనడకన రోడ్డు విస్తరణ పనులు

- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- పట్టించుకోని కాంట్రాక్టర్, అధికారులు
- త్వరగా పూర్తి చేయాలని ప్రజల విజ్ఞప్తి

మహేశ్వరం: రోజు రోజుకు పెరిగిపోతున్న జనాభాకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి గ్రామానికి నాణ్యమైన రోడ్లు, తగిన రవాణా సౌకర్యాలు కల్పిస్తోంది. అందులో భాగంగానే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం నుంచి స్టేషన్ తిమ్మాపూర్ వరకు ఉన్న 18 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులకు సంవత్సరం క్రింతం రూ.25 కోట్లు మంజూరు చేసింది. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయి దాదాపు 10 నెలలు కావొస్తున్నా పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. దీంతో వాహనదారులు ఈ రోడ్డుపై వెళ్లాలంటే నరక యాతన అనుభవిస్తున్నారు. మహేశ్వరం నుంచి మన్సాన్‌పల్లి చౌరస్తా వరకు అక్కడక్కడా రోడ్డు పనులను పూర్తి చేసిన కాంట్రాక్టర్ మన్సాన్‌పల్లి చరస్తా నుంచి స్టేషన్ తిమ్మాపూర్ వరకు రోడ్డు పనులలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నాడు. మహేశ్వరం నుంచి స్టేషన్ తిమ్మాపూర్ వరకు రోడ్డుపై ఉన్న కల్వర్టుల్లో ఏ ఒక్క కల్వర్టును కూడా కాంట్రక్టర్ పూర్తి చేయలేదు. దీంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడక తప్పడం లేదు. రోడ్డుపై ఎక్కడ వేసిన కంకర రాళ్ళు అక్కడే ఉండడంతో 8 నెలల కాలంలో 10కి పైగా రోడ్డు ప్రమాదాలు జరిగి ఒకరిద్దరు మరణించిన సంఘటనలు కాడా ఉన్నాయి. రోడ్డు పనుల్లో వేగం లేనందున ఏవైనా రెండు వాహనాలు ఎదురు ఎదురుగా వస్తే ఏదో ఒకటి పక్కనున్న గుంతలోకి దిగత తప్పడం లేదు. రోడ్డుపై పనులు నడుస్తున్న సమయంలో దుమ్ము లేవకుండా ఎప్పటికప్పుడు నీళ్ళు చల్లించాల్సిన కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించనంతగా దుమ్ము రేగుతోంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగడంతో ప్రయాణీకులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. శ్రీశైలం-హైదరాబాదు ప్రధాన రహదారి నుంచి స్టేషన్ తిమ్మాపూర్ వరకు ఎక్కువగా పరిశ్రమలకు సంబంధించిన ముడిసరుకును తరలించే భారీ లారీలు ఇదే రోడ్డుపై వెళ్లాల్సి వస్తోంది. రోడ్డు పనులు వేగవంతం కాకపోవడంలో ఆంతర్యమేంటని ద్విచక్రవాహనదారులు మొదలుకొని భారీ వాహనదారులు తీవ్ర ఆవేధనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మహేశ్వరం టూ తిమ్మాపూర్ వరకురోడ్డు విస్తరణ పనుల్లో వేగాన్ని పెంచి ప్రయాణీకులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ప్రజలు వాపోతున్నారు.



మహేశ్వరం - తిమ్మాపూర్ మధ్యలో లేస్తున్న దుమ్ము

వ్యాయామ విద్యపై నిర్లక్ష్యపు నీడలు

- ఆటస్థలాలకు నోచుకోని విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



వాలీబాల్ ఆడుతున్న నేదునూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు (ఫైల్‌ఫొటో)

కందుకూరు: చదువంటే కేవలం పుస్తకాలతో కుస్తీ పట్టడమే కాదు. క్రీడారంగం కూడా విద్యలో భాగమేనని పలువురు పేర్కొంటున్నారు. ఇదే విషయాన్ని పాలకులు ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు హితభోద చేస్తున్నారు. విద్యాకమిటీలు సైతం ఇదే విషయాన్ని చెప్తున్నాయి. కానీ ప్రభుత్వాలు మాత్రం వాటిని ఆచరణలో పెట్టడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులను ఎంపిక చేయక పోవడమే దీనికి నిదర్శనమంటూ పలు గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. శారీరక వికాసానికి ఆటలూ చాలా ముఖ్యం. అందుకే ప్రతిరోజు అన్ని పాఠశాలల్లో ఆటల పీరియడ్‌ను విద్యావేత్తలు, పాఠ్యప్రణాలికలో భాగం చేశారు. వారితో ఆటలు ఆడించాలంటే పాఠశాలల్లో పీఈటీలు తప్పని సరిగా ఉండాలి. కానీ కందుకూరు మండల పరిధిలో దానికి విరుద్ధంగా ఉన్నప్పటికీ పాలకులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలో 11 ఉన్నత పాఠశాలలు ఉన్నప్పటికీ ప్రభుత్వం 5 పీఈటీ పోస్టులను మంజూరు చేసింది. కానీ ప్రస్తుతం వాటిలో కేవలం ముగ్గురు మాత్రమే పని చేస్తున్నారు. కస్తూర్భాగాంధీ బదిరుల పాఠశాలతో పాటు, నేదునూరులో ఉన్న ఆదర్శ పాఠశాలల్లో కాంట్రాక్టు బేసిక్‌పై పీఈటీలను భర్తీ చేశారు. దీంతో క్రీడారంగంలో రానించాలనుకున్న విద్యార్థులకు సంపుర్ణ ప్రోత్సాహం అందడం లేదు. అలాగే మండల పరిధిలోని 23 గ్రామ పంచాయితీలలో 12 ప్రాథమికోన్నత పాఠశాలలు, 30 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఏ ఒక్క పాఠశాలలో ప్రభుత్వం వ్యాయామ ఉపాధ్యాయ పోస్టును మంజూరు చేయక పోవడం చూస్తే పాలకులకు క్రీడారంగంలో ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా పాలకులకు స్పందించి వ్యాయామ పోస్టులను భర్తీ చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

మినీ స్టేడియంలో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి

మండల కేంద్రంలో క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడానికి గత ప్రభుత్వం నిర్మించిన మినిస్టేడియంలో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. ఇప్పటివరకూ దానిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో మైదానాలు లేక ఇబ్బందులు పడుతన్నందున సెలవు రోజుల్లోనైన ఆడుకోవడానికి కనీసం స్టేడి యం మైదానాన్ని చదును చేయాలని క్రీడాకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



మినీ స్టేడియం లో చెట్టు మొలసిన దృష్యం

'క్రీడాకారుల అభివృద్ధికి ఎన్‌వైకే నిరంతర కృషి'

కందుకూరు: గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించడానికి నెహ్రూ యువకేంద్రం నిరంతరం పని చేస్తుందని ఆ సంఘం జాతీయ వైస్ చెర్మన్ పేరాల శేఖర్‌జీ అన్నారు. శనివారం ఎన్‌వైకే ఆధ్వర్యంలో మండల పరిధిలోని నేదునూరు ఆదర్శ పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి క్రీడలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయా. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న ప్రోత్సాహంతో పాటు ఎన్‌వైకే ఆధ్వర్యంలో యువతకు నిర్వహిస్తున్న క్రీడలను క్రీడాకారులకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహరెడ్డి మాట్లాడారు. క్రమశిక్షణ పట్టుదలతో యువత క్రీడల్లో రాణించడానికి ముందుకు రావాలన్నారు. క్రీడాకారులకు తన వంతు సహకారం అందించనున్నట్లు తెలిపారు. వాలీబాల్, ఖోఖో, కబ్బడ్డీ, రన్నింగ్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్‌గౌడ్, సర్పంచ్ యాదిరెడ్డి, ఖమాల్‌బేగ్, ప్రభాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీశైలం, మహేందర్, శ్రీరాం, శివ పాల్గొన్నారు.



క్రీడాకారులతో కరచలన చేస్తున్న శేఖర్‌జీ, నర్సింహారెడ్డి

ఇస్రో రాకెట్ ద్వారా అనేక ఉపయోగాలు

- ఎన్‌ఆర్‌ఎస్‌సీ సంస్థ జూనియర్ ఇంజనీర్ రఘువర్మ

కందుకూరు: ఇస్రో రాకెట్ ద్వారా అనేక ఉపయోగాలు ఉంటాయని వాటిపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ఎన్‌ఆర్‌ఎస్‌సీ సంస్థ జూనియర్ ఇంజనీర్ రఘువర్మ తెలిపారు. శనివారం మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇస్రో రాకెట్‌పై ఎస్‌ఆర్‌ఎస్‌వి వారి సౌజన్యంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇస్రో రాకెట్ ద్వారా మనకు ముందుగా సంభవించన్ను ప్రతి విషయాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మన దేశంలో తిరువనంతపురం, బెంగులూరు, అహ్మదాబాద్‌లతో పాటు మరో రెండు కేంద్రాల ద్వారా ఇస్రో రాకెట్ నిర్వహన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎస్‌ఎస్‌సీ పరీక్షల అనంతరం ఇస్రోపై హైద్రాబాద్ నగర శివారులోని బాలానగర్, షాద్‌నగర్ కేంద్రం పరిసరాల్లో శిక్షణ తరగతులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆ కేంద్రాలను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు గులాంమూర్తుజా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మందకృష్ణ అరెస్టుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆందోళన

నందిగామ: మందకృష్ణ అరెస్టుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్నగళ్ల అశోక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. కేసీఆర్ ఎస్సీ వర్గీకరణకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళతానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. మందకృష్ణ ధర్నాను అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేశారని, విమర్శించారు. రాస్తారోకో చేయడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానిక ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి నాయకులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు. కార్యక్రమంలో ఎర్రోళ్ల జగన్, నర్సింహ్మా, శ్రీశైలం, శ్రావణ్‌కుమార్, రాములు, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొందుర్గు: యువతీ యువకులు విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, మహబూబ్‌నగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. వాలీబాల్ పోటీలను గత పది సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే ఫ్రెండ్స్ యూత్ సభ్యులను అభినందించారు. ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ వాలీబాల్ క్రీడలు అంటే కొందుర్గు, కొందుర్గు అంటే వాలీబాల్ క్రీడలు అనే పరిస్థితి వచ్చిందని, క్రీడలు ఆరోగ్యాన్ని ఇస్తాయని అలాగే మేధస్సును పెంచుతాయన్నారు. బ్రిలియంట్ విద్యా సంస్థల్లో పాలిటెక్నిక్‌లో ఒకరికి ఫ్రీగా సీటు కావాలని స్థానికులు కోరగా ఒకరికి కాదు ముగ్గురు విద్యార్థులకు ఉచితంగా సీట్లు ఇస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శాంతకుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాదమ్మ, జడ్పీటీసీ స్వరూప, ఎంపీపీ గాయత్రి, ప్రమీలరాణి, వెంకట్‌రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం..

కొందుర్గు/చౌదరిగూడ: విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం జిల్లేడ్-చౌదరిగూడ మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా ఇంద్రానగర్‌లోని మాషమోని కుంటలో పూడికతీత పనులను ప్రారంభించారు. ఇంద్రానగర్ ఉన్నత పాఠశాలలో రూ.28లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసుతులు కల్పిస్తున్నామని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా మండల పరిధిలోని గుర్రంపల్లి, చౌదరిగూడ, పద్మారం గ్రామంలో నిర్మించనున్న నీళ్ల ట్యాంకులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఆయా కార్యక్రమంలో సర్పంచులు బాలమ్మ, బాలమణి, శివకుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లింగారం యాదయ్య, పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చంద్రబాబుగౌడ్, హఫీజ్, నర్సింగ్‌రావు, రామృష్ణారెడ్డి, అజ్మీర్, లక్ష్మణ్, బాబ, శేఖర్, మోతీలాల్ పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

దర్గాలో ఎమ్మెల్యే పూజలు

షాద్‌నగర్ రూరల్: ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామ శివారులో గల హజరత్ సయ్యద్‌పీర్ గైబ్ సాయబ్ దర్గాలో శనివారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుంధతి, ఎంపీటీసీ కృష్ణవేణి, మున్సిపల్ ఛైర్మన్ విశ్వం, బురాన్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, యాదయ్య పాల్గొన్నారు.

జాబ్‌మేళా విజయవంతం


జాబ్‌మేళాకు హాజరైన మహిళలు

షాద్‌నగర్‌టౌన్: ఫరూఖ్‌నగర్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని కార్యాలయంలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళా విజయవంతమైంది. పలు ప్రాంతాల నుంచి 145 మంది యువతీ యువకులు హాజరయ్యారు. వీరిలో హోటల్ మేనేజ్‌మెంట్‌లో శంషాబాద్ నుంచి 63 మంది, ఇంగ్లీష్ అండ్ కంప్యూటర్‌లో చిలుకూరు నుంచి 22 మంది, ఇన్సూరెన్స్ అండ్ బ్యాంకింగ్‌లో శిక్షణకు ఉప్పల్ నుంచి 11 మంది, జాన్సన్, లిఫ్స్‌లో శిక్షణ పొందుటకు బాలానగర్ నుంచి 9 మంది హాజరైనారు. వీరికి 90 రోజుల పాటు శిక్షణ ఇచ్చి పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని జిల్లా జాబ్ మేనేజర్ హమీద్ తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం నాగేష్, అధికారిణి శ్రీదేవితో పాటు పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ యువజన సదస్సుకు
నందిగామ యువకుడు

నందిగామ: భారత ప్రభుత్వం యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డేను పురస్కరించుకొని 12 నుంచి 16 వరకు నిర్వహించే జాతీయ యువజన సదస్సుకు రంగారెడ్డి జిల్లా నందిగామకు చెందిన దాసరి శ్రీశైలం ఎంపికైనట్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగే సదస్సులో భాగస్వామ్యం అవుతున్నందుకు శ్రీశైలం యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. తనకు అవకాశం కల్పించిన జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే కృషితో గ్రామాల్లో అభివృద్ధి


మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

కొత్తూరు: ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నిరంతరం చేపడుతున్న కృషి తోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని స్థానిక ఎంపీటీసీ దేవేందర్ యాదవ్, సర్పంచ్ జనిగె జగన్‌లతో పాటు పలువురు టీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కొత్తూరు పాత జాతీయ రహదారి నుంచి అక్కవానిగూడ వరకు 4 కి.మీ రోడ్డుకు గాను రూ.కోటి 76 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. నిధులు మంజూరు చేయడం పట్ల టీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత నియోజకవర్గంలో పల్లె పల్లెలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కటికె రాజు, వెంకటేష్, రవీనాయక్, బిక్షపతి, జనార్ధన్ చారి, రాజు, రమేష్, కార్తీక్‌రెడ్డి, అల్విన్ రెడ్డి, హరీష్‌చారి, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

'మందకృష్ణను బేషరతుగా విడుదల చేయాలి'

షాద్‌నగర్ టౌన్: ఎస్సీ వర్గీకరణకు ఏళ్లుగా ఉద్యమం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగను ప్రభుత్వం బేషరతుగా వెంటనే విడుదల చేయాలని బుడగ జంగాల హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సమితి నాయకులు బాలకృష్ణ, యాదయ్య, పెంటయ్య, వెంకటేష్, జంగయ్య పాల్గొన్నారు.


పట్టణంలో ఆందోళన చేస్తున్న నాయకులు

పూర్తయిన గ్రామపంచాయతీ భవనం

బిల్లు కోసం తప్పని ఎదురుచూపులు

కేశంపేట: జాతీయ ఉపాధిహామీ పథకంలో మంజూరైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పూర్తిచేసిన కాంట్రాక్టర్ దాదాపు 2లక్షల నిధుల కోసం ఎదురు చూస్తున్నారు. మండల పరిధిలోని లింగంధన గ్రామానికి జాతీయ ఉపాధి హామీ పథకంలో 13లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం మంజూరైంది. పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ మధుసూదన్‌గౌడ్ భవన నిర్మాణాన్ని పూర్తిచేశారు. సంవత్సరం క్రితం గ్రామపంచాయతీ భవనం ప్రారంభించారు.పూర్తయిన పనులకు గాను రూ.11.20 వేలు కాంట్రాక్టర్‌కు అందాయి. మరో రూ.1.80 వేల రూపాయల కోసం సంవత్సర కాలంగా కాంట్రాక్టర్ ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నిధులను విడుదల చేయాలని కాంట్రాక్టర్ కోరుతున్నారు.


గ్రామ పంచాయతీ కార్యాలయం

'పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం'


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్ రూరల్: పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద శివారులో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలలో శనివారం విద్యార్థినీలకు పరిశుభ్రత కిట్స్‌ను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థినీల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పరిశుభ్రత కిట్స్ పంపిణీ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ లింగారం యాదమ్మపెంటయ్య, వైస్ ఛైర్మన్ జిల్లెల్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ బుజ్జిబాబునాయక్, సర్పంచ్ బాలమణి, ప్రిన్సిపల్ అరుణ, నాయకులు కె. నరేందర్, పి. వెంకట్‌రాంరెడ్డి పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా
కర్రోళ్ల సురేందర్

కొత్తూరు: మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కర్రోళ్ల సురేందర్ తిరిగి ఎన్నికయ్యారు. సురేందర్‌ను నియమిస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్ హైదరాబాద్‌లోని తన ఛాంబర్‌లో అందజేశారు. సురేందర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మధు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.


కర్రోళ్ల సురేందర్



రెండవ బహుమతి పొందిన ముగ్గు వేస్తున్న మహాలక్ష్మి



మూడో బహుమతి పొందిన ముగ్గు వేస్తున్న జయంతి



ముగ్గులను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే



ముగ్గులు వేస్తున్న మహిళలు

ముత్యాల ముగ్గులకు

అపూర్వ స్పందన

పాల్గొన్న 101మంది

ఉత్సాహంగా సాగిన పోటీలు

రంగవల్లులమయమైన 'బ్రూక్‌బాండ్' ప్రాంగణం

బహుమతులు అందజేసిన ఎంపీ మల్లారెడ్డి, కలెక్టర్ ఎంవీ రెడ్డి

ఘట్‌కేసర్ : ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహించిన టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. బెస్ట్ పార్ట్‌నర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సేల్, హెల్త్ పార్ట్‌నర్ అమృతబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు అపూర్వ స్పందన లభించింది. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండల కేంద్రంలోని బ్రూక్‌బాండ్ స్కూల్‌లో శనివారం ఈ పోటీలను నిర్వహించారు. ఉదయం 10 సుమారు 2గంటల పాటు ఈ పోటీలు నిర్వహించారు. ఘట్‌కేసర్‌తోపాటు కీసర, మేడిపల్లి, శామీర్‌పేట్, మేడ్చల్, కాప్రా మండలాలనుంచి వచ్చి పోటీల్లో పాల్గొన్నారు. మొత్తం 101మంది మహిళలు ముగ్గులను వేశారు. పాఠశాల ప్రాంగణమంతా కూడా రంగురంగులల చుక్కల ముగ్గులతో ఆలంకరించారు. సంస్కృతీ, సంప్రదాయాలను గుర్తు చేస్తూ, సంకాంత్రి పండుగ ఉట్టి పడేలా అందంగా ముగ్గులను వేశారు. ఈపోటీల్లో జిల్లాలోని మేడిపల్లి మండలానికి చెందిన వి.విజయలక్ష్మీ ప్రథమ బహుమతి గెలుపొందారు. ఘట్‌కేసర్ మండలానికి చెందిన జి.మహాలక్ష్మీ ద్వితీయ బహుమతి, కీసర గ్రామానికి చెందిన పి.జయంతి తృతీయ బహుమతులు గెలుపొందారు. సాల్వేరు రమేష్ (బొట్టు) స్పాన్సరుగా వ్యవహరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు రూ. 5వేలు, రూ. 3వేలు, రూ. 2వేల చొప్పున బహుమతులను అందజేశారు. పలువురి మహిళలకు కన్సోలేషన్ బహుమతులకు కూడా అందజేశారు. చందుపట్లగూడకు చెందిన చందుపట్ల నర్సింహారెడ్డి, అదేవి . దంగా శ్రీమతి మరాఠి మల్లమ్మల స్మారకార్థం సీహెచ్. రాజిరెడ్డి, ఎం.రవి పలువురికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. జడ్జీలుగా అన్నమ్మ, పంచాయతీ కార్యదర్శి జ్యోతిలు వ్యవహరించారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎంపీపీ బండారి శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, సర్పంచ్ అబ్బసాని యాదగిరి, అర్డీంవో హన్మంత్‌రెడ్డి, జిల్లా మహిళ శిశుసంక్షేమ అధికారి స్వరూపారాణి, ఎంపీడీవో అరుణ, తహసీల్దారు రాజేశ్వర్‌రెడ్డి, మండల పంచాయతీ విస్తరణ అధికారి సునంద, సహకార సంఘం చైర్మన్ గొంగళ్ళ స్వామి, రాష్ట్ర విత్తన దృవీకరణ అప్పిలేట్ అథారిటీ సభ్యుడు రేసు లక్ష్మారెడ్డి, బిక్కునాయక్, మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాలి

వచ్చే ఏడాది నుంచి అన్ని పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి. ప్రతిఒక్కరు కష్టపడి చదువుకొని జీవితంలో రాణించడానికి కృషిచేయాలి. నేటి ఓటమే రేపటి విజయానికి నాంది కావాలి. అదిశగా మహిళలు కృషి చేస్తే సాధించలేనిది ఏమిలేదు.

మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి

ముగ్గులతో మహిళల్లో చైతన్యం

ముగ్గుల పోటీలు మహిళల్లో చైతన్యాన్ని పెంపొందిస్తాయి. సంక్రాంతితో పాటు వివిధ పండుగలకు ప్రతి ఇంటి ముందట ముగ్గులు వేస్తుంటారు. కాని అనేక మంది మహిళలు ఒక చోట చేరి ముగ్గులు వేయడం వల్ల పోటీతత్వం పెంపొందుతుందన్నారు.

- మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి

సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక

ముగ్గులు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక. దేశంలో పెట్టుకున్న కట్టుబాట్లు అనాధిగా వస్తున్న సాంప్రదాయాలు మహిళలను చిన్నచూపు చూస్తున్నాయి. మహిళల కష్టసుఖాలు పంచుకోవడానికి మగవారు కృషిచేలి.

కలెక్టర్ ఎం. వీ రెడ్డి



గోల్డ్‌డ్రాప్ నూనె డబ్బాను అందజేస్తున్న డీలర్





గోల్‌డ్రాప్, జెమిని టీ లోగోలు



ముగ్గుల పోటీలో ప్రసంగిస్తున్న ఎంపీ మల్లారెడ్డి



మొదటి బహుమతి సాధించిన విజయలక్ష్మికి బహుమతి అందజేస్తున్న ఎంపీ, కలెక్టర్



ముగ్గులు వేస్తున్న మహిళలు



రెండవ బహుమతి అందుకుంటున్న మహాలక్ష్మి



మూడో బహుమతి అందుకుంటున్న జయంతి



కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న రవి



స్పాన్సర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం


ప్రథమ బహుమతి పొందిన ముగ్గు వేస్తున్న ఉమ


ద్వితీయ బహుమతి పొందిన ముగ్గు వేస్తున్న మంజుల


తృతీయ బహుమతి పొందిన ముగ్గు వేస్తున్న సుజాత


ముగ్గు వేస్తున్న ముస్లిం విద్యార్థిని

రంగుల హరివిల్లు

సంక్రాంతిని ముందే తెచ్చిన ఏబీఎన్-ఆంధ్రజ్యోతి

ప్రతి ముగ్గులో వైవిధ్యం...

ముగ్గుల్లో ఉట్టిపడిన సంస్కృతి, సాంప్రదాయాలు

తాండూరులో భారీ స్పందన



మంజులకు ద్వితీయ బహుమతి అందజేస్తున్న జయశ్రీ

ముఖ్య అతిథి పటేల్ రవిశంకర్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందుకుంటున్న ఉమ


డిగ్‌సేల్ లోగోవేస్తున్న శృతి

గంగోత్రి విద్యాలయలో ముగ్గులు వేయడంలో నిమగ్నమైన మహిళలు, యువతులు, విద్యార్థినులు



తాండూరు బృందం : రంగు రంగుల రంగవల్లులు.. ఎటు చూసినా పండుగ వాతావరణం. ఆ మైదానమంతా ముత్యాల ముగ్గులతో పరుచుకుంది. 133 మంది పాల్గొని పోటీ పడి ముగ్గులు వేశారు. సంక్రాంతి శోభ అప్పుడే వచ్చిందా అన్నట్లు ముగ్గులు చూసిన వారికి అనిపించింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డులోని గంగోత్రి విద్యాలయంలో ఆంధ్ర జ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు, టేస్టీ పార్ట్‌నర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సేల్, హెల్త్ పార్ట్‌నర్ అమృతబిందు వారి సంయుక్త సహకారంతోముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. రెండు గంటలపాటు సాగిన ఈ ముత్యాల ముగ్గుల పోటీల్లో పల్లె, పండగ వాతావరణం తలపించింది. ఉత్సాహంగా మహిళలు, యువతులు, విద్యార్థులు పాల్గొని రంగురంగులతో ముత్యాల ముగ్గులు వేశారు.

వైవిధ్య భరితంగా, ప్రతి ముగ్గులో ఏదో ఒక విశిష్టత ఉండేలా ముగ్గులను వేసి అలంకరించారు. ముగ్గులు పోటీకే కాదు సంస్కృతి సాంప్రదాయాన్ని తెలియజేశాయి. ప్రకృతి, సంక్రాంతి లక్ష్మీ, గొబ్బెమ్మలు, నవధాన్యాలు, ఉట్టిపడేలా ఈ సంక్రాంతి పండుగ వచ్చిందన్న రీతిలో మహిళలు వేసిన ముగ్గుల్లో కనిపించాయి. ఆడ పిల్లల భ్రూణహత్యలు, ఆడ పిల్లల ఆవశ్యకతను తెలుపుతూ రాధిక



వేసిన ముగ్గు అందరినీ ఆకట్టుకుంది. తెలుగు సంస్కృతి, తెలుగు భాష తియ్యదనం వివరిస్తూ ముగ్గులు స్లోగన్స్ పెట్టారు. తాండూరు పట్టణంతోపాటు నియోజకవర్గంలోని పెద్దేముల్, బషీరాబాద్, యాలాల, తాండూరు మండలాల నుండి మహిళలు, విద్యార్థులు తరలి వచ్చారు. పోటీల్లో ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలు పటేల్ రవి శంకర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించారు. స్వర్గీయ వసంత పేరిట కందనెల్లి శ్రీనివాసాచారి స్పాన్సర్ చేసిన రూ.వెయ్యి, రూ.500లను కన్సోలేషన్ బహుమతిగా అందించారు. మరో కన్సోలేషన్ ప్రైజ్ మైనార్టీ విద్యార్థిని ఆఫ్రీన్‌కు పటేల్ రవిశంకర్ దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పటేల్ రవిశంకర్, విశిష్ట అతిథి జయశ్రీ, ఆంధ్రజ్యోతి జిల్లా ప్రతినిధి గిరిష్ స్వామి, ఏబీఎన్ ప్రతినిధి సత్యం, తాండూరు పీసీ ఇన్‌చార్జ్ శ్రీనివాసాచారి, బీజేపీ జిల్లా నాయకులు బాలి శివకుమార్, గాండ్ల శాంత్ కుమార్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు వివేక్, గంగోత్రి విద్యాలయం ప్రిన్సిపాల్, వ్యాపారి మల్లేశం, న్యాయ నిర్ణేతలు గంగోత్రి విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి, శ్రీకర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.సౌజన్య, విద్యావేత్త శ్రీదేవి, యాడ్స్ ప్రతినిధులు శివ, కాశప్ప, ఆంధ్రజ్యోతి ప్రతినిధులు ఆర్.నర్సింహులు, రాంరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, రాములు, పంచాయతీ కార్యదర్శి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులపోటీలో న్యాయనిర్ణేతల నుంచి బహుమతి అందుకుంటున్న సుజాత



ముగ్గుల పోటీల విజేతలతో ముఖ్య అతిథి పటేల్ రవిశంకర్, విశిష్ట అతిథి జయశ్రీ


అమృతబిందు లోగో వేస్తున్న మాధవి


గోల్డ్‌డ్రాప్ లోగో వేస్తున్న కవిత


జెమినీ లోగో వేస్తున్న ప్రత్యూష

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్కేహోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్కేహోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి..
1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

SSC CGL TIER-II *MODEL PAPER*

(నిన్నటి స్టడీ తరువాయి)

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (41-60): A sentence has been given in Active/Passive Voice. Out of the four alternatives suggested below, select the one which best expresses the same sentence in Passive/Active Voice.

41. India is evolving a new plan to control her population.
(A) A new plan is evolved by India to control her population.
(B) A new plan has been evolved by India to control her population.
(C) A new plan was being evolved to control her population by India.
(D) A new plan is being evolved by India to control her population.

42. We found the lock broken last night.
(A) The lock was found by us breaking last night.
(B) The lock was found broken last night.
(C) The lock was broken by us last night.
(D) The broken lock we found last night.

43. They should shoot the traitor dead.
(A) The traitor should be shot at by them.
(B) The traitor should be shot them.
(C) The traitor should be shot dead .
(D) The traitor is shot by them.

44. Who inaugurated the fair?
(A) The fair was inaugurated by whom?
(B) The fair is inaugurated by who ?
(C) By whom was the fair inaugurated?
(D) By who was the fair inaugurated?

45. When he left school, the textbooks were put aside by him and were never reopened.
(A) After he left school, he put aside his textbooks and they were never reopened
(B) He put aside his textbooks when he left school and never reopened them.
(C) He put aside his textbooks when he left school and were never reopened by him.
(D) He put aside his textbooks as he left school and never reopened.

